Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 21 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 19-01-2025 పేజీలు : 12 వెల : 2/-

### బీజాపూర్‌లో

## భారీ ఎన్‌కౌంటర్



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో 10 నుంచి 12 మంది నక్సలైట్లు హతమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరువైపుల నుంచి అడపాదడపా కాల్పులు జరుగుతున్నా యి. అయితే నక్సలైట్ హతమైనట్లు ఇంకా నిర్ధారణ కాలేదు. దక్షిణ బస్తర్‌లోని పూజారి కంకేర్ అడవుల్లో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. అందిన సమాచారం ప్రకారం%ా% బీజాపూర్ డీఆర్‌జీ సుక్మా, డీఆర్‌జీ దంతేవాడ, కోబ్రా, సీఆర్‌పీఎఫ్ వివిధ బెటాలియన్లు సుమారు 1200 నుంచి 1500 మంది సైనికులు నక్సలైట్లను చుట్టుముట్టారు. అడవిలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నారు.వీరిలో కొందరు పెద్ద నక్సల్ నాయకులు కూడా ఉన్నారు. బీజాపూర్‌లోని ఐఈడీ పేలుడులో ఇద్ద రు జవాన్లు గాయపడ్డారు. సైనికులు ఐఈడీ దాడి చేశారు. నక్సలైట్లు ఇప్పటికే ఆ ప్రాంతంలో ఐఈడీని అమర్చారు. ఇంతలో సైనికుల పాదాల ఒత్తిడి ఐఈడీపై పడి భారీ పేలుడు సంభవించింది. సైనికులిద్దరికీ కాలికి గాయాలయ్యాయి. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కూ డా నిర్వహిస్తున్నారు. జనవరి 12న ఐదుగురు నక్సలైట్ల హతమయ్యా రు.

మిగతా 2లో

### 65 లక్షల స్వమిత్వ

## ఆస్తి కార్డుల పంపిణీ



**ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల స్వమిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్ర్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్ధిదారులు కొంత మందితో మాట్లాడారు కూడా. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు.**

పది రాష్ట్రాలు, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్ధిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు. 'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్ధిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వృర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించుకున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గడ్డకట్టే చలిలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం

వాషింగ్టన్:అమెరికా 47వ దేశాధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ (78) ఈ నెల 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికోసం వాషింగ్టన్ సిటీ క్యాపిటల్ భవనంలో ఉన్న గోళాకార సముదాయం (రోటుండా)ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం వాషింగ్టన్‌లో ఎముకలు కొరికే చలి ఉన్నందున, రోటుండా సముదాయం లోపల వెచ్చటి వాతావరణంలో ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నారు . సాధారణంగా అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని క్యాపిటల్ భవనం పశ్చిమ భాగంలో నేషనల్ మాల్, జాతీయ చిహ్నాల ఎదుట నిర్వహించేవారు. వేలాది మంది ప్రజానీకం సాక్షిగా ఈ ఘట్టం జరిగేది. కానీ, ఈ సారి చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో క్యాపిటల్ భవనం లోపల ఉండే రోటుండా సముదాయంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

అయినా.. చలిని లెక్క చేయకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌కు చేరుకుంటున్నారు. పెద్ద మొత్తంలో చార్జీలు చెల్లించి మరీ నగరంలోని హోటళ్లలో బస చేస్తున్నారు. ఇదే అదనుగా హోటళ్ల నిర్వాహకులు సాధారణం కంటే మూడు, నాలుగు రెట్లు ఎక్కువగా రూమ్ రెంట్ వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ట్రంప్ ప్రమాణ స్వీకారం జరగనున్న సోమవారం రోజున వాషింగ్టన్ డీసీలో ఉష్ణోగ్రతలు సగటున మైనస్ 11 డిగ్రీల సెల్సియస్ మేర ఉంటాయని వాతావరణశాఖ అంచనాలు వేస్తోంది.తన ప్రమాణ స్వీకార వేదికను

మిగతా 2లో

## త్వరలో హౌసింగ్ పాలసీ



**కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు తరహాలో ఇళ్ల నిర్మాణం 100 ఎకరాల్లో టౌన్‌షిప్‌లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా 'తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ'ని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసి ంగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాల్లో ఈ టౌన్ షిప్‌లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్

మిగతా 2లో



### డాక్టర్ రేప్ అండ్ మర్డర్ కేసులో

## సంజయ్ దోషి

**- 20న తుది తీర్పు**

**-మరణశిక్ష వేస్తారా?**

**-కోల్‌కతా ట్రైనీ డాక్టర్ కేసులో ఫైనల్ స్టేట్‌మెంట్**

**-నన్ను కావాలని ఇరికించారన్న నిందితుడు**

**-న్యాయమూర్తి ముందు కన్నీటి పర్యంతం**

**సంజయ్‌రాయ్‌ని దోషిగా తేల్చిన న్యాయస్థానం**

**సోమవారానికి వాయిదాపడ్డ జడ్జిమెంట్**

కోల్‌కతా:దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై రేప్ అండ్ మర్డర్ కేసులో బెంగాల్‌లోని సీల్దా కోర్టు శనివారం నిందితుడి నుంచి వివరాలు సేకరించింది. గత ఏడాది ఆగస్టు 9వ తేదీన ఈ హత్యాచార ఘటన జరగ్గా, ఆ మరుసటి రోజే ప్రధాన నిందితుడు సివిక్ వలంటీర్ సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసింది. అనంతరం ఈ కేసు విచారణ సెల్దాలోని అడిషనల్ సెషన్ కోర్టులో సాగింది. నిందితుడు సంజయ్ రాయ్‌కు మరణశిక్ష విధించాలని ఈ న్యాయస్థానంలో సీబీఐ వాదించింది. డీఎన్‌ఏ రిపోర్టులు సహా అనేక ఆధారాలను న్యాయస్థానం ముందు సీబీఐ ఉంచింది. సంజయ్ రాయ్ తరఫు న్యాయవాదులు మాత్రం తమ క్లయింట్ నిర్దోషి అని, అతనికి వ్యతిరేకంగా సాక్ష్యాధారాలను చిత్రీకరించి ఈ కేసులో ఇరికించారని వాదించారు. జనవరి 9వ తేదీన ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. కాగా, ఈ కేసులో సంజయ్‌రాయ్‌ని అడిషనల్ కోర్టు దోషిగా తేల్చింది. ఈ మేరకు తుది తీర్పు సోమవారం

మిగతా 2లో

## పాలస్తీనియన్ల విడుదలకు ఓకే

**737 మందికి విముక్తి**

**ప్రకటించిన ఇజ్రాయెల్ ప్రభుత్వం**

**గాజా సీజ్‌ఫైర్ రూల్స్ అమల్లోకి**

**ఇజ్రాయెల్ కేబినెట్ భేటీలో ఆమోదం**

**రేపటి నుంచి కాల్పుల విరమణ ఒప్పందం**

**ఇజ్రాయెలీలను విడుదల చేయనున్న హమాస్**



టెల్ అవీవ్:ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణకు సయోధ్య కుదిరింది. ఇజ్రాయెల్ వద్ద బందీలుగా ఉన్నవారి విడుదలకు మార్గం సుగమమైంది. ఆదివారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి విడుతలో భాగంగా తమ వద్ద బందీలుగా ఉన్న 737 మంది పాలస్తీనియా పౌరులను విడిచిపెట్టనున్నట్లు ఇజ్రాయెల్ శనివారం ప్రకటించింది. దేశంలోని వివిధ జైళ్లలో బందీలు, ఖైదీలుగా ఉన్నవారిని విడుదల చేయనున్నట్లు ఆ దేశ న్యాయశాఖ ప్రకటించింది. వారిని ఆదివారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేస్తామని, అందులో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపింది. కాగా, గతంలో 95 మందిని విడుదల చేస్తున్నట్లు ఓ జాబితాను ఇజ్రాయెల్ విడుదల చేసింది. అందులో ఎక్కువగా మహిళలే ఉన్నారు.

అయితే హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కేబినెట్ శనివారం ఉదయం ఆమోదం తెలిపింది. దీంతో 737 మంది బందీలను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను హమాస్ ఇజ్రాయెల్‌కు అప్పగిస్తుంది. అదేవిధంగా, తమ జైళ్లలో ఉన్న పాలస్తీనీయులను ఇజ్రాయెల్ విడుదల చేయనుంది. బందీల్లో తొలి బృందాన్ని ఆదివారం విడుదల చేయడంతో ఈ ఒప్పందం అమల్లోకి వస్తుంది.

# గడ్డకట్టే చలిలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం

క్యాపిటల్ భవనంలోని రోటుండా సముదాయంలోకి మార్చారని తెలుపుతూ డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆర్కిటిక్ ప్రాంతం వైపు నుంచి వాషింగ్టన్ దిశగా బలమైన చలిగాలులు వీస్తున్నాయని తెలిపారు. "వాతావరణం బాగా లేదు. ఈ నెల 20న నా ప్రమాణ స్వీకారం వేళ వేలాది మంది అనుచరులు, భద్రతా సిబ్బంది, పోలీసులు ఇబ్బంది పడాలని నేను కోరుకోవడం లేదు" అని ట్రంప్ పేర్కొన్నారు. చివరిసారిగా 1985 జనవరి 20వ తేదీన అమెరికాలో దేశాధ్యక్షుడిగా రోనాల్డ్ రీగన్ ప్రమాణ స్వీకారం ఈ విధంగా రోటుండా సముదాయంలో జరిగింది. అప్పట్లో మైనస్ 14డిగ్రీలసెల్సీయస్ ఉష్ణోగ్రత నమోదైంది.ట్రంప్ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో వాషింగ్టన్‌లో కనీవినీ ఎరుగని స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. నగరంలో దాదాపు 30 మైళ్ల పరిధిలో తాత్కాలిక కంచె ఏర్పాటు చేశారు. దాదాపు 25వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. అంచెలవారీగా భద్రతా వలయాన్ని దాటితే కాని వాషింగ్టన్‌లోని క్యాపిటల్ భవనాన్ని చేరుకోలేరు. ప్రత్యేక అతిథులు, ఆహ్వానితులను మాత్రమే లోపలికి అనుమతిస్తారు.

# త్వరలో హౌసింగ్ పాలసీ

మంత్రి రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో ఉన్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన పథకాలను అమలు చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు.ప్రైవేటు, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తులు, అప్పుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. లబ్ధిదారులే స్వయంగా ఇళ్లు నిర్మించుకునే సౌలభ్యం కల్పించామని, 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యం ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. 15 వేల ఎక రాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని పొంగులేటి హిమాచల్ ప్రదేశ్ మంత్రి రాజేష్‌కి ధర్మాని తెలియచేశారు.:ఈ ఏడాది ఉగా ది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డుల ను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ మేరకు శనివారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో అవార్డుల కమిటీతో జ రిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి ఈ వి షయాన్ని వెల్లడించారు. సినిమా నిర్మాణరంగం లోహైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మా రుస్తామని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. మా నవతా విలువలతో కూడిన చిత్రాలు, సాంస్కృతిక, విద్య, సామాజిక ఔచిత్యం కలిగిన సినిమాలను ప్రోత్సహిస్తామని భట్టి చెప్పారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తె లిపారు.

జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే చిత్రాలు, అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# డాక్టర్ రేప్ అండ్ మర్డర్ కేసులో సంజయ్ దోషి

%వైద్యురాలిపై హత్యాచార ఘటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. కాగా, మరోవైపు హత్యాచార కేసులో తీర్పు రానున్న వేళ బాధితురాలి తల్లిదండ్రులు దర్యాప్తు సగమే జరిగిందని ఆరోపిస్తున్నారు. ఈ కేసులో ఇతర నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. తమ కుమార్తెకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. సంజయ్‌రాయ్ తప్పు చేశాడని , కోర్టు అతడికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తుందనే వాదనలున్నాయని, అయితే.. ఇతర నేరస్థుల మాట ఏంటని బాధితురాలి తల్లి ప్రశ్నించారు. దర్యాప్తు సగమే పూర్తైందని ఆమె అన్నారు. ఈ నేరంలో ఇతరుల పాత్ర బయటపడకుండా యంత్రాంగం అడ్డుపడుతోందని అనుమానం వ్యక్తం చేశారు.కాగా, ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని మృతురాలి తల్లి ఆరోపించారు.

బాధిత వైద్యురాలి తండ్రి కూడా దర్యాప్తు అసంపూర్ణంగా జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇతర నిందితులు కూడా అరెస్టై వారి నేరం రుజువుకావాలని అన్నారు. నిందితుడు సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష లేదా జీవితకాలం జైలుశిక్ష పడుతుందని భావిస్తున్నట్లు బాధితురాలి తల్లి తెలిపారు. నేరస్థులకు శిక్ష పడాలని, ఎలాంటి శిక్ష విధిస్తారు అనేది కోర్టులు నిర్ణయిస్తాయని అన్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన సీబీఐ మాత్రం నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ నేరానికి పాల్పడినట్లు చెబుతోంది.తీర్పు తేదీ దగ్గరపడిన వేళ నిందితుడు సంజయ్‌రాయ్ ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు జైలు వర్గాలు చెబుతున్నాయి. ఆహారం, ఔషధాలు తీసుకోవడం నిందితుడు తగ్గించాడని పేర్కొన్నాయి. నిందితున్ని ప్రత్యేక సెల్‌లో ఉంచి అతనిపై నిరంతరం నిఘా ఉంచారు. అతని కార్యకలాపాలు పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కాగా, ఈ కేసులో తుది తీర్పును సోమవారం వెలువరించనున్నట్టు సెల్దా న్యాయస్థానం తెలిపింది.

# సింగపూర్ వాణిజ్య మంత్రితో రేవంత్ భేటి



%సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు.ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణలకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు.

ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు.తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు.

%ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే కుందూరు జయవీర్ , హైదరాబాద్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రోహిణ్ రెడ్డి ఉన్నారు. సింగపూర్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షుడు గడప రమేశ్ బాబు , సొసైటీ కార్యవర్గంతో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ప్రవాసులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో ఒంటరిగానే పోటీ..

## మీడియాతో చిట్ చాట్ లో కిషన్ రెడ్డి



స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడే హక్కు కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉంది. మా పార్టీ పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ లో తెలిపారు."ఇప్పుడు మా పార్టీకి వచ్చే అధ్యక్షుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఉంటారు. అందుకోసం గత ఆరు నెలలుగా వర్క్ ఔట్ చేస్తున్నాం. లోకల్ బాడీ ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వచకపోవడం వలనే 15వ ఫైనాన్స్ కమిషన్ డబ్బులు రిలీజ్ కాలేదు. చట్ట ప్రకారమే డబ్బులు రిలీజ్ చేస్తాం.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తోంది. చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉంది, పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉంది. ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలో వీధిలైట్ల నిర్వహణకు నిధులు రావడం లేదు.తెలంగాణకు ఏం తెచ్చారని అంటున్నారు. టెక్స్టైల్ పార్క్ తెచ్చాను. జహీరాబాద్ ఇండస్ట్రీల్ పార్క్ తెచ్చాను. ఆర్‌ఆర్‌ఆర్ తెచ్చాను. కోచ్ ఫ్యాక్టరీ తెచ్చింది మేమే. పసుపు బోర్డు మేము తెస్తే ఓ మంత్రి తాను లేఖ రాస్తేనే వచ్చిందని అన్నారు. నాకు వారి మాటలు వింటే నవ్వు వస్తుంది.హైదరాబాద్ మెట్రో 2 ఫేజ్ కు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది. సహాయం చేయడం మా బాధ్యత. ఢిల్లీలో కూడా దీనిపైన వర్క్ ఔట్ చేస్తున్నాను. రీజినల్ రైల్ రింగ్ సర్వేకు మేము డబ్బులు కేటాయించాం. ఆర్‌ఆర్‌ఆర్ అలెన్మెంట్ పూర్తి ఐతే.. రీజినల్ రైల్ రింగ్ సర్వే మొదలు అవుతుంది."అని తెలిపారు.వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదని చెప్పారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు, కొత్త సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలిపారు. మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని... రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

## బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

అంతకుముందు జనవరి 12న బీజాపూర్‌లోని మద్దెడ్ ప్రాంతం లో ఇద్దరు మహిళా నక్సలైట్లు సహా ఐదు మంది నక్సలైట్లను బలగాలు హతమార్చాయి. ఘటనా స్థలం నుంచి ఐదుగురి మృతదేహాలతోపాటు ఎస్ఎల్ఆర్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ ధృవీకరించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, 12 బోర్ గన్, 2 సింగిల్ షాట్ గన్‌లు, ఒక బీజీఎల్ లాంచర్, 1 కంట్రీ గన్‌తోపాటు పేలుడు పదార్థాలు, నక్సల్ సాహిత్యం, నక్సల్స్ మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ %- -% మారేడుబాక అటవీప్రాంతంలో రెండు రోజుల కిందట జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలకనేత, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ ఉన్నట్లు శనివారం ఆపార్టీ ప్రకటించింది. ఈ ఎన్‌కౌంటర్ ఘటనపై మావోయిస్టు పార్టీ దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లా కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కరావు మూడు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్‌లో చేరారు. క్రమంగా ఆపార్టీలో ఎదుగుతూ ఆరు నెలల క్రితమే మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న హరిభూషణ్ కరోనా కాలంలో మృతిచెందడంతో ఆయన స్థానంలో బడే చొక్కారావుకు తెలంగాణ పార్టీ బాధ్యతలను అప్పగించింది. ఇలా ఉండగా, బడే చొక్కారావు భార్య రజితను 2023లో పోలీసులు అరెస్టు చేశారు.పూజారి కాంకేర్ %- -% మారేడుబాక అటవీప్రాంతం రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు మరణించిన విషయాన్ని కూడా పార్టీ విడుదల చేసిన లేఖలో వెల్లడించింది. మీడియాలో వచ్చినట్లు ఆ ఎన్‌కౌంటర్‌లో మరణించిన వారి సంఖ్య 12 మంది కాదు 18 మందిగా పార్టీ నిర్ధారించింది. మృతుల్లో బడే చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా ఉన్నట్లు మావోయిస్టు పార్టీ దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా లేఖలో పేర్కొన్నారు. మూడు దశాబ్దాలకు పైగా పీపుల్స్‌వార్ పార్టీ అనంతరం మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ పోలీసులకు ముప్పుతిప్పలు పెట్టి మోస్ట్ వాంటెడ్ మావోయిస్టుగా పేరుగాంచారు. దామోదర్‌పై ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షల రివార్డు ఉండగా, తెలంగాణలోనూ రూ.25లక్షల రివార్డు ఉంది. మావోయిస్టు యాక్షన్ టీమ్‌లకు ఆయన ఇన్‌చార్జిగా కూడా వ్యవహరించారు.బీజాపూర్ జిల్లా బాసగూడ అటవీప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలిన ఘటనలో కోబ్రా బెటాలియన్ కానిస్టేబుళ్లు గాయపడ్డారు. దీంతో ఆ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల శిభిరం ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు నక్సల్స్ కోసం కూంబింగ్ నిర్వహించారు. ఆ సందర్భంగా మావోయిస్టులు, పోలీసు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు మృతిచెందగా, వారిలో దామోదర్ ఉన్నట్లు మావోయిస్టుపార్టీ పేర్కొంది.మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు స్వగ్రామం కాల్వపల్లికి ఇటీవల ములుగు ఎస్పీ శబరీష్ స్వయంగా వెళ్లి దామోదర్ మాతృమూర్తి బతుకమ్మను కలుసుకున్నారు. అడవిబాట పట్టిన నక్సలైట్లను జనజీవన స్రవంతిలోకి ఆహ్వానిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'పోరుకన్నా ఊరు మిన్న', 'మన ఊరికి తిరిగి రండి..' అంటూ నక్సలైట్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దామోదర్ తల్లి బతుకమ్మను ఎస్పీ పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బతుకమ్మకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, ఈ సందర్భంగా ఆమె తన కొడుకును చూడాలని ఉందని, ఇంటికి తిరిగి రావాల్సిందిగా ఆమెతో పోలీసులు పిలుపు ఇప్పించారు.%ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సోదరుడు బడే నాగేశ్వరరావు కూడా ఉద్యమబాటలోనే కొనసాగి అశువులుబాశారు. ఆయన వరంగల్ జిల్లా పీపుల్స్ వార్ గ్రూప్ జిల్లా కార్యదర్శి హోదాలో పనిచేస్తున్న సమయంలోనే లక్నవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు.బస్తర్ జిల్లాలోని సహజవనరులను దోపిడిచేసేందుకు స్థానిక గిరిజనులపై రాజ్యం యుద్ధం చేస్తుందని మావోయిస్టుపార్టీ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగానది ఆరోపించింది. దేశంలోనే ఈ ప్రాంతాన్ని అత్యంత సైనికీకరణ ప్రాంతంగా మారిందని ఆపార్టీ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 'నక్సల్స్ నిర్మూలన' నినాదంతో గిరిజన సంఘాలను ప్రభుత్వం లక్షంగా ఎంచుకుని ఏరివేత కార్యక్రమాలను చేపట్టిందన్నారు. జాతీయ అంతర్జాతీయ వేదికలపై రాజ్యం నిర్వహిస్తున్న అమానవీయ దురాగతాలను బహిర్గం చేయాలని అభ్యుదయ మేధావులు, పాత్రికేయులు, మానవహక్కుల కార్యకర్తలు, ప్రజాసంఘాలకు విజ్ఞప్తి చేశారు. అన్యాయానికి వ్యతిరేకంగా అందరూ నిలబడాల్సిన సమయం ఇది అని ఆ లేఖలో వెల్లడించారు.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం : రాహుల్



దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన" సంవిధాన్ సురక్ష సమ్మేళన్ " కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. " బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. " అని రాహుల్ పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## సెమీకండక్టర్ పరిశ్రమలు స్థాపించండి - పారిశ్రామిక వేత్తలతో మంత్రి దుద్దిళ్ల



సింగపూర్: తెలంగాణాలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులున్నాయని, ఆ పరిశ్రమలను తమ రాష్ట్రంలో నెలకొల్పాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సింగపూర్ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు సెమీకండక్టర్ అసోసియేషన్ ప్రతినిధులతో నేడే సమావేశమయ్యారు. ఆ పరిశ్రమల ప్రతినిధులతో చర్చించారు.రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. సమావేశంలో ఎస్ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్చైర్మన్ టాన్ యూ కాంగ్ పాల్గొన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఎస్ఎస్ఎస్ఐ ప్రతినిధులను తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానించారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్ వస్తామని తెలిపారు

సత్యమేవ జయతే

ఆదివారం 19 జనవరి 2025

## ఎన్టీఆర్ : మరపురాని మహామనిషి !



అందరూ సామాన్యులుగానే పడతారు. కానీ ఆసామాన్యులుగా ఎదిగేవారు కొందరే. డబ్బు సంపాదించడమో.. తాము పని చేసే రంగంలో ఉన్నత స్థానానికి వెళితేనో అసామాన్యులుగా మారరు. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చిన వారే అలా గుర్తింపు తెచ్చుకుంటారు. అలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. ఎన్టీఆర్ అలాంటి కోవలోకి వస్తారు. ఆయన సినిమాల్లో అయినా.. రాజకీయరంగంలో అయినా తనదైన ముద్ర వేశారు. అది ఆయన ఎదగడంలో కాదు.. ప్రజల్ని%ొ% తెలుగు ప్రజల్ని ఎదిగేలా చేయడంలో.

తెలంగాణలో ఈ రోజు బీసీ వర్గాలు అధికారంలో భాగం అందుకుంటున్నాయంటే అది ఎన్టీఆర్ తెచ్చిన రాజకీయ విప్లవ ఫలితం. నిజాం నాటి బానిస భావజాలం నుంచి బయటపడ్డారంటే దానికి ఎన్టీఆర్ చేసిన పాలనా సంస్కరణలే కారణం. తెలుగు ప్రజలకు ఈ రోజు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందంటే దానికి ఎన్టీఆర్ వేసిన పునాదులే కారణం. తెలుగువాళ్లు అంటే మద్రాసీలే అనుకునే పరిస్థితి నుంచి .. తెలుగు వారంటే తెలుగు వారు అనుకునే గుర్తింపును తెచ్చి పెట్టారు. పేద పిల్లలు పాలపిండితో.. పేదలు జొన్న అన్నం తినాల్సిన రోజుల్లో అందరికీ బియ్యం అందించిన సంక్షేమం ఆయనది.

తెలుగుకు ఉన్న సంస్కృతిక వైభవం ఇప్పటికీ భావితరాలకు అందుతోందంటే దానికి కారణం ఎన్టీఆర్ అని చెప్పడానికి సందేహించాల్సిన పని లేదు. ఆయన ఘనమైన వారసత్వం కొనసాగిస్తే.. తెలుగు ప్రజల గుర్తింపు అలాగే కొనసాగుతోంది. మారుతున్న రాజకీయాల్లో ద్వేషం నింపడమే ఓ వ్యూహంగా మారిపోయిన పరిస్థితుల్లో ఎన్టీఆర్ నూ వదలడం లేదు. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎన్టీఆర్ ను తక్కువ చేసి చూపిస్తే.. అది మన మూలాల్ని మనం అవమానించుకున్నట్లే.
ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగ ఆయనకు ఘననివాళి..

## షార్ట్ సర్క్యూట్ తో ఇద్దరు మృతి



**సత్యమేవ జయతే- హబ్సిగూడ** హబ్సిగూడలో విజయలక్ష్మి ఆర్కేడ్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగింది. శుభానందిని చిట్ ఫండ్స్ బోర్డ్ తీస్తుండగా షార్ట్ సర్క్యూట్‌తో ఇద్దరు మృతి చెందారు. వెంటనే ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు.
మృతులు సూర్యపేట జిల్లా కేసముద్రం గ్రామానికి చెందిన మల్లేష్(29), బాలు(32)గా పోలీసులు గుర్తించారు.మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.



**సత్యమేవ జయతే-హైదారాబాద్** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. మోహన్ నారాయణ గారి ఆధ్వర్యంలో వచ్చిన సభ్యులు రాష్ట్రంలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలని మంత్రి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు చేసిన విజ్ఞప్తి పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. నరసరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ కే. యాదయ్య గౌడ్, సభ్యులు కే. నాగమాంబ, చంద్రశేఖర్, అప్పారావు, జె. రవీందర్ లు పాల్గొన్నారు.

## రైతు బీమాను అందచేసిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**శంకరంపేట్ మండలం గోపని వెంకటాపురం గ్రామానికి చెందిన చెన్నయి నర్సింలు ఇటీవల మరణించినందున వారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బీమా పథకం ద్వారా వచ్చిన 5 లక్షల రూపాయల ఒచర్ ను వారి భార్య సుజాత కి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రంలోని పట్టాదారు పాసుబుక్కు కలిగిన ఏ ఒక్క రైతు కూడా వివిధ కారణాలతో చనిపోయినచో వారి కుటుంబానికి బాసటగా నిలవడానికి వారిని ఆదుకోవడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం రైతుబీమా దీని ద్వారా మా నారాయణఖేడ్ నియోజకవర్గం లో అనేక మంది రైతులకు వారి కుటుంబాలకు బాసటగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోణం అంజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపని సాయిలు,మాజీ ఎంపీటీసీ అంబా రెడ్డి, వెంకట్ నాయక్,కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి.. తాతకు నివాళి అర్పించిన ఎన్టీఆర్, కల్యాణ్ రామ్..!!









**సత్యమేవ జయతే-హైదరాబాద్:** తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్‌కు వెళ్లి కుటుంబ సభ్యులు నివాళి అర్పించారు ఎన్టీఆర్ ఘాట్‌లో నందమూరి, నారా కుటుంబ సభ్యులు నివాళులు అర్పిస్తున్నారు. ఉదయం 8 గంటలకు ఎన్టీఆర్ ఘాట్‌లో నందమూరి బాలకృష్ణ నివాళులర్పించనున్నారు. ఉదయం 8.30గంటలకు ఎన్టీఆర్ ఘాట్‌కు ఏపీ మంత్రి నారా లోకేష్ రానున్నారు. ఎన్టీఆర్ ఘాట్‌లో నారా లోకేష్ నివాళులర్పించనున్నారు. ఉదయం 9గంటలకు రసూల్‌పురలో ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీని బాలకృష్ణ ప్రారంభించనున్నారు. ఉదయం 10గంటలకు బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో తల్లిదండ్రుల విగ్రహాలకు బాలకృష్ణ నివాళులర్పించనున్నారు. ఎన్టీఆర్ ఘాట్‌కు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ కాసేపటి క్రితమే చేరుకుని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఘాట్ వద్ద కాసేపు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఉన్నారు. జూనియర్ ఎన్టీఆర్‌ని చూసేందుకు ఘాట్ వద్దకు వచ్చిన ఆయన అభిమానులు భారీగా తరలి వచ్చారు. ఎన్టీఆర్ ఘాట్‌లో సమాధి చుట్టు తిరిగి., పూలతో జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. నందమూరి తారక రామారావు సమాధికి నివాళులు అర్పించి వెళ్లిపోయారు. ..

# చేవెళ్ల ఉప ఎన్నికల బరిలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**సత్యమేవ జయతే - రంగారెడ్డి** చేవెళ్ల నియోజకవర్గంలో రాబోయో ఉప ఎన్నికలలో నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శిగా సుదీర్ఘ కాలం సేవలందించిన మాజీ ఐ పి యస్ అధికారి బి ఆర్ ఎస్ నేత డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారు పోటి చేయబోతున్నట్లు చేవెళ్ల నియోజకవర్గం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చందు.జి తెలిపారు... తెలంగాణ భవన్ వర్గాల విశ్వసనీయ సమాచారం మేరకు ఆయనకు ఈ ప్రాంత ప్రజలు,విద్యార్థి,ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆరెస్పీ గారంటే అమిత మైన ప్రేమాభిమానాలున్నాయి. ఎందుకంటే ఆయన గురుకుల కార్యదర్శిగా పని చేసిన సమయంలో చేవెళ్ల నియోజకవర్గం ప్రాంతంలో అల్పధాయ వర్గాల కోసం బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల పిల్లల కోసం గురుకులాలను నెలకొల్పి విద్యార్థులకు మంచి విద్యతో పాటు వివిధ రంగాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి గురుకుల పాఠశాలలను దేశం గర్వపడేలా ఉన్నత శిఖ రాన నిల్పిన గణత ఆయనకే దక్కింది..అందుకే అప్పటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన సేవలను గుర్తించి డైనమిక్ అధికారిగా అనేక అత్యునత అవార్డులతో సత్కరించాయి.. చేవెళ్ల నియోజకవర్గ వర్గం నుండి ఆరెస్పీ గారిని రంగంలోకి దింపితే సామాజిక సమీకరణలు కలిసి వచ్చి ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అవుతుందని, అందుకు కెసిఆర్,కెటిఆర్,జిల్లా మాజి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి అండదండలు మెండుగా ఉన్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు బహిరంగంగానే చర్చించుకుంటున్నాయి... అదే విధంగా చేవెళ్ల నియోజకవర్గంలో ఆయనకు అన్ని వర్గాల నుంచి మంచి ఆధారణ,అండదండలు,సత్సంబంధాలున్నాయి.ఒక నిజాయితి గల ఉన్నత స్థాయి అధికారిగా వ్యక్తిగతంగా ఎలాంటి మచ్చ లేని మనిషిగా పేరుంది,మంచి పేరు పొందిన నాయకుడి కోసం చేవెళ్ల నియోజకవర్గం ప్రజలుఎన్నాల్ల నుంచో ఎదురు చూస్తు న్నారన్నారు..

# పీడీఎస్ బియ్యం పట్టివేత!

### నలుగురు నిందితులను

### అరెస్టు చేసిన 1టౌన్ పోలీసులు..!

**సత్యమేవ జయతే - విశాఖపట్నం** విశాఖపట్నం : వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్ణమార్కెట్, ఆయిల్ మిల్లు సందు సమీపంలో హౌ అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నట్టు ప్రెస్ మీట్ లో వెల్లడించినపు ఏసిపి కాళిదాసు..! వివరాల్లోకి వెళ్త సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి అందిన సమాచారం మేరకు విశాఖ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్ణమార్కెట్, ఆయిల్ మిల్లు సందు సమీపంలో వేంకటేశ్వరరావు.! పేరు మీద ఉన్న రేషన్ డిపో ను.. వన్ టౌన్ సి.ఐ, స్టేషన్, సిబ్బంది మరియు సివిల్ సప్లయ్ చెకింగ్ ఆఫీసర్ కలిసి రేషన్ డిపోను తనిఖీ చేయగా ఆ డిపోనందు సివిల్ సప్లయ్ వారి ఈపాస్ బుక్ ప్రకారం 44



బస్తాలు (620కేజీలు) ఉండాలి. కానీ 129 బస్తాలు (6450 కేజీలు) ఉన్నవి. అదే సమయంలో రేషన్ డిపో కు ఎదురుగా బొలెరో వాహనంలో 13 బస్తాలు పిడిఎస్ బియ్యం ఉన్నాయని వాటిని నలుగురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తుండగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి. ఐ వారి సిబ్బందితో ఆ నలుగురు వ్యక్తులను చుట్టి ముట్టి పట్టుకొని బొలెరో వాహనంను, 13 ప్లాస్టిక్ బస్తాల పిడిఎస్ బియ్యంను, నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకోని విచారించాగ సదురు బియ్యమును ఆక్రముగా తరలిస్తునట్లు తెలియపరిచినారని వారిని అరెస్ట్ చేయడమైనది అని తెలియజేశారు.మరియు వేంకటేశ్వరరావు..! పేరు మీద ఉన్న రేషన్ డిపో లో అదనంగా పిడిఎస్ బియ్యం ఉండడం వలన సివిల్ సప్లయ్ చెకింగ్ ఆఫీసర్ ఆ రేషన్ డిపోను సీజ్ చేయడం జరిగినది అని తెలియజేసారు.కొల్లి లోవరాజు, కర్రి దుర్గారావు, కిల్లి వెంకటరమణ, మునకాల తేజను అరెస్టు చేశారు. వెంకటేశ్వరరావు పేరు మీద ఉన్న రేషన్ డిపోను సివిల్ సప్లై అధికారులు సీజ్ చేసి. 6ఏ కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా సి.పి శంకబ్రత బాగ్జీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. విశాఖపట్నం సిటీ ప్రజలకి మీ ఏరియాలో ఇటువంటి అవకతవకలు ఏమైనా జరిగిన వెంటనేహెూ సి.పి ఫోన్ నెంబర్ అయిన 7995095799, లేక వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ అయిన 9440796019 కు తెలియపరచవలసిందిగా విశాఖ పోలీస్ తెలియజేసారు.

# స్వర్గీయ పీకేఆర్ స్వగృహానికి విచ్చేసిన కర్ణాటక రాష్టానికి చెందిన శహాపూర్ తాలూకా మహాల్ రోజ్ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున్ అప్పాజీ





**నారాయణఖేడ్సత్యమేవజయతే**నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని స్వర్గీయ కిష్టారెడ్డి స్వగృహంలో శుక్రవారం అర్ధరాత్రి కర్ణాటక రాష్ట్రానికి చెందిన శహాపూర్ తాలూకా మహాల్ రోజ్ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున్ అప్పాజీ విచ్చేసి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి కుటుంబ సభ్యులకు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు అప్పాజీ గారు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పాజీ మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని వారి ఆశీస్సులు మన నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారిని కోరుతున్నాం ఇంత అర్ధరాత్రి అయినా అప్పాజీ గారి కోసం ఇంత భారీ ఎత్తున ప్రజలు వేచి ఉన్నందుకు ప్రజలకు యువకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అని శాసనసభ్యులు అన్నారు ఈ కార్యక్రమంలో స్వర్గీయ కిష్టారెడ్డి సతీమణి, ఎమ్మెల్యే దంపతులు మరియు వారి సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి యువనాయకులు పట్లోళ్ల లోకేష్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని అప్పాజీ గారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అప్పాజీ భక్తులు మరియు ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనీ అప్పాజీ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల తెలంగాణ ప్రభుత్వం కసరత్తు..!!

**సత్యమేవ జయతే -తెలంగాణ** తెలంగాణలో మరో సమరానికి సీఎం రేవంత్ సై అంటున్నారు. పథకాల అమలుకు ఈ నెల 26 ముహూర్తంగా ప్రకటించారు. దీంతో, స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ సమయంలోనే వెళ్లాలని ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.ఏఐసీసీ సైతం తాజాగా ఈ ఎన్నికల పైన దిశా నిర్దేశం చేసింది. బీఆర్ఎస్, బీజేపీ ను దెబ్బ కొట్టేందుకు ఇదే సరైన సమయంగా భావిస్తున్నారు. సీఎం రేవంత్ దావోస్ నుంచి వచ్చిన తరువాత ఎన్నికల నిర్వహణ పైన నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది.ప్రభుత్వం కసరత్తు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా రేవంత్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఈ నెల 26 నుంచి పథకాల జాతర ప్రారంభం కానుంది. రైతు భరోసా తో పాటుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది. ఈ పథకాల వేడిలోనే ఎన్నికల నిర్వహణ ద్వారా ఏకపక్షంగా ఫలితాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. తాజాగా జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా స్థానిక సంస్థలకు ఎన్నికలు త్వరగా జరపాలంటూ దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడు, నాలుగు వారాల్లో గ్రామ పంచాయతీలు, జిల్లా



పరిషత్తులకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.పార్టీ సమాయత్తం పార్టీ నేతల సమాచారం మేరకు ఫిబ్రవరి మూడో వారంలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ లకు, నాలుగో వారంలో ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. కాగా, ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు బీసీ రిజర్వేషన్ పెంపు అంశం చిక్కుముడిగా మారింది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.

# మితిమీరిన వేగం ప్రాణాశంకటం

**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**

**సత్యమేవ జయతే -మహబూబాబాద్** మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చుతున్నారని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటనలో తెలిపారు . ఈ క్రమంలో రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారని అన్నారు.ఏ విషయంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిఏటా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారిలో హెల్మెట్ లేకుండా, సీట్ బెల్టు లేకుండా, పరిమితికి మించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారే అధికంగా ఉన్నారు.




జాగ్రత్తలు పాటిస్తే......

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉండటంతో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. వాహనడ్రైవర్లు ఎక్కువ గంటలు వాహనాలను నడపడం వల్ల అలసిపోయి నిద్రలోకి జారుకొని అర్ధరాత్రి తెల్లవారుజాము వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. డ్రైవర్లు అలసిపోయే వరకు ఎక్కువ గంటలు వాహనాలను నడపకూడదు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకోకూడదు.

వినూత్నంగా ప్రచారం..

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలతో పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, ఆర్టీసి డ్రైవర్లతోపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించే వారికి జరిమానాల రూపంలో నగదు వసూలు చేసే అధికారులు ప్రస్తుతం ప్రజల్లో మార్పు రావడం కోసం వినూత్నంగా జరిమానాలకు బదులుగా హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు పూలు అందిస్తూ మార్పును కోరుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు జరగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలి. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబ సభ్యులకు కలిగే ఆవేదనను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ తెలిపారు.

# సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి








సత్యమేవ జయతే- సింగాపూర్ సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అక్కడి తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారి వెంట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గారు, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ గారు, హైదరాబాద్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రోహిణ్ రెడ్డి గారు ఉన్నారు. సింగపూర్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షుడు గడప రమేశ్ బాబు , సొసైటీ కార్యవర్గంతో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ప్రవాసులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో చాలామంది ప్రాణాలను కాపాడుతున్న 108 అంబులెన్సులు సిబ్బంది



**సత్యమేవ జయతే - సంగారెడ్డి కొండాపూర్ :** సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం తోగార్పల్లీ గ్రామానికి చెందినా కే రాజు (42) తండ్రి నర్సిములు తోగార్పల్లీ నుండి కొండాపూర్ కి వెళ్తుండగా దాటినా తరువాత దారి మధ్యలో కే రాజు ఇనుప బోర్డు కి తగలడం జరిగింది. తల నుండి ముక్కుకి తీవ్రమైన గాయాలు తగిలినాయి తీవ్ర రక్తస్రావం జరగడం జరిగింది. అయితే అక్కడ ఉన్న వ్యక్తులు 108 సిబ్బందికి సమాచారం అందించిన వెంటనే 108 సిబ్బంది. వారు తక్షణమే స్పందించి అక్షతగాత్రున్ని అంబులెన్స్ లో తీసుకొని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స నిర్వహించి క్షతగాత్రునికి అత్యవసర వైద్యం అందించడం జరిగింది. 108 సిబ్బంది అయిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి పైలట్ మురాద్ అలీ. సంగారెడ్డి జిల్లాలో 108 అంబులెన్స్ల సర్వీసులు పలువురు అభినందించే విధంగా పనిచేస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో బయటపడ్డ మావోయిస్టుల సొరంగం



**సత్యమేవ జయతే - ఛత్తీస్‌గఢ్** చత్తీస్ గడ్ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తు న్నారు. ఇప్పటికే దాదాపు 20 మంది మావోలను బలగాలు హత మార్చేశాయి.

ఈ క్రమంలోనే మావోయిస్టు ల సొరంగం బయటపడిం ది. తాళిపేరు నది సమీపం లో భారీ బంకర్‌ను గుర్తిం చాయి భద్రతా బలగాలు. సొరంగంలో సకల వస తులు ఏర్పాటు చేసుకు న్నారు మావోయిస్టులు.

దేశవాళి రాకెట్ లాంచర్లు తయారు చేసే ఫౌండ్రీ మిషన్, పెద్దఎత్తున మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. విద్యుత్ లైన్ నిర్మించే సిల్వర్ వైర్, ఆయుధాలను గుర్తించారు.

బాంబులను మావోయి స్టులు ఈ సొరంగంలోనే తయారు చేసుకుంటు న్నట్టు భద్రతా దళాలు గుర్తించాయి. తుమిరెల్లి ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఈ భారీ సొరంగాన్ని గుర్తించారు.

ఈ చర్యతో మావోయిస్టు లకు కోలుకోలేని షాక్ తగిలిందని చెప్పాలి. ఇదిలా ఉండగా.. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయి స్టులే టార్గెట్‌గా భద్రతా బలగాలు దాడులు చేస్తున్నారు.


ఒక్క జనవరి నెలలోనే దాదాపు 35 మంది వరకు నక్సలైట్లను భద్రతా బలగాలు చంపేశారు

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వృద్ధ దంపతులు ఆత్మహత్య?



**సత్యమేవ జయతె - ఖమ్మం ఖమ్మం :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు రావి చెరువులో దూకి వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఈరోజు ఉదయం చోటుచేసుకుంది, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గపాడు గ్రామానికి చెందిన, పంతంగి కృష్ణారావు,(60) సీత (55) దంపతులు పిల్లలందరికీ వివాహం చేశారు.ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కృష్ణారావు కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి, దీంతో మనస్థాపానికి గురైన వృద్ధ దంపతులు చెరువులో శవమై కనిపించారు. ఈ రోజు తెల్లవారు జామున పొలానికి వెళ్తున్న రైతులు గ్రామానికి శివారు లోని రావి చెరువులో రెండు మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్థానికులు సహాయంతో బయటకు తీశారు. అనంతరం ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

### లోన్ యాప్ వేధింపులకు యువకుడు బలి



**సత్యమేవ జయతే - ఖమ్మంఇల్లందు :** ఆన్లైన్ లోన్ యాప్ వేధింపులతో ఇల్లందు పట్టణానికి చెందిన లోద్ సంతోష్ (21) శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లోద్ సంతోష్ ఆన్ లైన్ లోన్ యాప్ ల ద్వారా 90 వేల రూపాయలు లోన్ తీసుకున్నాడన్నారు. నెలవారీగా కడుతూ 48 వేల వరకు లోన్ క్లియర్ చేశాడని తెలిపారు. అతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో లోన్ కట్టకపోయాడన్నారు. దీంతో యాప్ నిర్వాహకులు నిత్యం ఫోన్లు చేస్తూ వేధించడం మొదలుపెట్టారన్నారు. లోన్ కట్టకపోతే కుటుంబ సభ్యుల ఫోటోలను మార్ఫింగ్ చేసి తెలిసిన వారందరికీ పంపుతామని బెదిరించారన్నారు. తన వల్ల తన కుటుంబం పరువు పోతుందని బాధతో శుక్రవారం రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు.అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారన్నారు.

# పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం

**అర్హులైన వారందరూకల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి**

**-చేగుంట-70 మందికి,నార్సింగ్-21**

**మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10,556-00 రూపాయలు పంపిణీ**

**-ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది**

**-సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు.**

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ**







**సత్యమేవ జయతే- చేగుంట** ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారుమెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, చేగుంట తాసిల్దార్ సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.

మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలానికి చేరుకున్న మంత్రివర్యులు కొండా సురేఖ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మీ షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరంగా భావించాలని,ఒక ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వాలు మారినప్పుడు ఆ పథకాలను కొనసాగిస్తుంది అంటే అది మంచి పథకం గా భావించాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ ,రైతు రుణమాఫీ, కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు

ఆ పథకాలు ప్రజలకు తప్పనిసరి అవసరమని గుర్తించి..తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటిని కొనసాగించిందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని. పెళ్లి బట్టలు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం అర్హులను ఆదుకుందన్నారు ఏ పథకమైన మొదలు పెట్టినప్పుడు కొంత సమస్య తలెత్తవచ్చునని, సమస్యలు పరిష్కరించుకొని ఆ పథకం క్రమీపి ఆచరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ చెక్కులను ఇస్తుందన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలు 26 నుండి అమలు అవుతాయని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామ గ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది. అని వివరించారు. రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలు ఇవ్వడం జరుగుతుందన్నారు వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా అందిస్తామని చెప్పారు.సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని వివరించారు.

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఒక నియోజకవర్గానికి 3500 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు ఎస్సీ ఎస్టీలు ఉన్నచోట ఎక్కువగా ఇవ్వడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని చెప్పారు. పేదవాళ్లలో కెల్లా పేదవాళ్లను గుర్తించి మొదట ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివాళ్లు ఎమ్మార్వో కార్యాలయం కెళ్ళి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.గ్రామ సభలు పెట్టి వాస్తవాలు తెలుసుకొని అర్హులైన లబ్ధిదారులను ఇప్పిస్తామన్నారు

ఏ ఒక్క రూపాయి కూడా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు అనేదే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వివరించారు.రైతులకు రైతు భరోసా, చేనేతలకు పెన్షన్ ఇచ్చిన తరహాలోని కూలీలకుఇందిరమ్మ ఆత్మీయ భరోసా సత్ఫలితాలను ఇస్తుందన్నారు.గుంట భూమి లేకున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ఈ 12 వేల రూపాయలు అందజేస్తాం. అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చుకుంటూ ఇందిరమ్మ ఇండ్ల సెలెక్షన్ జరుగుతుందని తెలిపారు.చిన్న పొరపాటు జరగకుండా సంక్షేమ పథకాలు అమలయేలా పగడ్బందీగా చర్యలు చేపట్టామన్నారుపార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలన్నారు.ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అందించలానే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూపేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం అన్నారు గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది.ఇప్పటి ప్రభుత్వం కూడా దాని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు.తెలిపారు.అనంతరం మంత్రి చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో2.16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి దుబ్బాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ట్రాన్స్కో ఏ. శంకర్, ఏ.డి.ఈ శృతి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

### గుమ్మడిదల మండలం లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ చేసిన కలెక్టర్.



**సత్యమేవ జయతే-గుమ్మడిదల**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బంది నీ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి. రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ.ఉమాదేవి, ఎఓ. శ్రీవివాస్. డిటి. కరుణాకర్ రావు. ఆర్ ఐ. శ్రీనివాస్ రెడ్డి. మండల సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న చిరు అభిమానుల మెగా షో'

### ఆటకావాలా - పాట కావాలా



**సత్యమేవ జయతే -ఖమ్మం** మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నందు మెగాస్టార్ చిరంజీవి నటించిన సినిమాల్లోని పాటలు మరియు డాన్సులతో కూడిన కార్యక్రమం' ఆట కావాలా- పాట కావాలా. మెగాస్టార్ చిరంజీవి 156 సినిమాల్లోని 537 పాటలకు గాను 24 వేల సరికొత్త స్టెప్పులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ ప్రముఖ న్యాయవాది జెల్లా లక్ష్మీనారాయణ, కార్యక్రమ అడ్వైజర్ ప్రముఖ రచయిత దర్శకులు కొత్తపల్లి శేషు కలిసి కర పత్రాని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఎస్ వి రమణ, మూడు ఇంటర్నేషనల్ రికార్డ్ హోల్డర్ వంజా మాలతి నాయుడు, ట్రెడిషనల్ సింగర్ నాగ స్వర్ణ శ్రీ, మెలోడీ క్వీన్ వరంగల్ సంధ్య, ప్రముఖ సింగర్ అండ్ యాంకర్ రామారావు కావేరి మెగాస్టార్ పాటలు తో అలరించనున్నారు. అలాగే మెగాస్టార్ సినిమాల్లోని పాటలకు రూతులూగించే డాన్సును సంతోష్ డాన్సర్ అకాడమీ బృందం మరియు చిరంజీవి డూప్ డాన్స్ హంగామా నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కమెడియన్ మొగిలి గుణ కర్ తెలిపారు. ప్రత్యేక ప్రదర్శనగా మాస్టర్ గుణ, లహరి ప్రియ నృత్య ప్రదర్శన. కార్యక్రమం లో మీడియా కోఆర్డినేటర్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ నాగసాయి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ పేరు నవీన్ ప్రముఖ జానపద గాయకుడు కోదాడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కావున ప్రేక్షకులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**౧-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత**



**సత్యమేవ జయతే -పటన్ చెరువు** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సందీప్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ చేతుల మీదుగా సందీప్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం లో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడప చేర్చాలి...

**ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి ...**

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ తో పాటు 14 కు 14 ఎంపీటీసీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి....**

**మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**



**సత్యమేవ జయతే -మంగపేట**శనివారం రోజునా మంగపేట మండల మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మల్లూరు నుండి కమలాపురం గ్రామల లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ ఒక్కో ఎంపీటీసీ టీసీ పరిధి లోని ఒక్కో క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు....ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం మహిళలకు రాష్ట్ర నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువత కు విద్య వికాసం పథకం అదేవిధంగా గత %ఎతీం% ప్రభుత్వం పదేండ్ల కాలం లో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదు మన ప్రజాప్రభుత్వం లో అర్హులు అయినా ప్రతి ఒక్క కుటుంబం కు రేషన్ కార్డు ను మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయనున్నాం అదేవిధంగా సన్న వడ్ల కు 500 రూపాయలు బోనస్ ను అందిస్తున్నాం ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి ప్రతి ఊరు, వాడ వాడ గడప గడప కు తీసుకెళ్లి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలి అదేవిధంగా ములుగు జిల్లా లో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి ను నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ఏటూరునాగారం బస్సు డిపో ను ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రెస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు....

# దర్గాకు 50 కోట్లు.. 50 ఎకరాలు కేటాయించాం..!

**మాజీ హెూంమంత్రి, బీఆర్ఎస్ నేత మహమూద్ అలీ**

**-ఖబర్దార్ ఎమ్మెల్యే శంకర్..**

**షాద్ నగర్ ఎమ్మెల్యేకు వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ మసీఉల్లా ఖాన్ హెచ్చరిక**

**దర్గా అభివృద్ధికి కృషి చేసింది మేమే**

**-షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**- దర్గా అభివృద్ధి పై విమర్శిస్తే వాస్తవాలు ఏంటో షాద్ నగర్ చౌరస్తాలో తేల్చుకుందాం**

**- బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ**





**సత్యమేవ జయతే -షాద్ నగర్** జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎంతో అమితమైన భక్తి ఉందని అందుకే ఈ ప్రాంత అభివృద్ధికి ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.50 కోట్లతో పాటు 50 ఎకరాలు అభివృద్ధి కోసం కేటాయించారని బిఆర్ఎస్ నేత, మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాల సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు న్యాజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి స్థానిక మండల బిఆర్ఎస్ నాయకులతో పాటు వక్ఫు బోర్డు మాజీ చైర్మన్ మసీఉల్లా ఖాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం స్థానిక మీడియాతో మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. దర్గా అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో అభివృద్ధి కోసం ప్రణాళిక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 50 కోట్ల రూపాయలు కేటాయించడమే కాకుండా 50 ఎకరాల భూమిని కూడా సిద్ధం చేసి అభివృద్ధి కోసం పాటుపడ్డామని అన్నారు. అయితే దర్గాలో అభివృద్ధి ప్రణాళికా చర్యల నిమిత్తం అప్పటి చైర్మన్ మసీఉల్లా ఖాన్, ఏకే ఖాన్, స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ సహకారంతో ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగిందని అన్నారు. అభివృద్ధి పేరిట స్థానిక వ్యాపారస్తులకు పొట్ట కొట్టే ఉద్దేశం లేకనే వారికి ప్రత్యామ్నాయ చర్యలు ఎలా చేపట్టాలో అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దీనిపై డిజైన్ మార్పు కోసం పట్టుబట్టారని స్థానికులకు ఉపాధి సన్నగిల్లకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వంతో ద్వారా నిరంతరం చర్యలు తీసుకున్నారని అన్నారు. పలు సందర్భాల్లో అభివృద్ధి ప్రణాళిక చర్యల కోసం తాను కూడా దర్గాను సందర్శించడం జరిగిందని గుర్తు చేశారు. ఎవరికి నష్టం వాటిల్లకుండా మంచి ప్రణాళిక చేపట్టామని గుర్తు చేశారు. దీనికోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా 50 కోట్ల రూపాయలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇక్కడకు వచ్చే భక్తులకు దర్శనార్థం అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తమ ప్రణాళికలు నిక్షిప్తం చేశామని అన్నారు. భక్తులకు మిషన్ భగీరథ నీళ్ల సౌకర్యాన్ని కూడా కల్పించామని అన్నారు. గత యాభై ఏళ్ళు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ , 17 ఏళ్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న దర్గాకు చేసింది ఏమీ లేదని మహమ్మద్ అలీ స్పష్టం చేశారు. కెసిఆర్ మనసులో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా రాష్ట్రంలోని వివిధ మందిరాలను ఎలా అభివృద్ధి చేశారు దర్గాను కూడా అలాగే అభివృద్ధి చేసేందుకు కృషి చేశారని అన్నారు.

ఖబర్దార్ ఎమ్మెల్యే శంకర్..

దర్గా అభివృద్ధి విషయంలో అవస్తవాలు మాట్లాడుతున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఖబర్దార్ అంటూ రాష్ట్ర బహుడ్ మాజీ చైర్మన్ మసీఉల్లా ఖాన్ హెచ్చరించారు. దర్గా అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయిస్తే అందులో కనీసం లక్ష రూపాయల దర్గా అభివృద్ధి కోసం తీసుకువచ్చారా అని ప్రశ్నించారు.

దర్గాలు అభివృద్ధి ప్రణాళిక కోసం అప్పటి హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నేతృత్వంలో ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలు చేసిన విషయం మరిచిపోరాదని మసీఉల్లా ఖాన్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వం విడుదల చేసిన 50 కోట్ల రూపాయలు ట్రెజరీలో భద్రంగా ఉన్నాయని దీనిని ఎమ్మెల్యే శంకర్ దమ్ముంటే ఖర్చు చేసి అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు. వచ్చి ఏడాది అవుతున్న ఎమ్మెల్యే శంకర్ కనీసం ఒక లక్ష రూపాయలైనా అభివృద్ధినిధులు దార్గా కోసం తెచ్చారా అని ప్రశ్నించారు. ఇక్కడ జరిగిన ప్రతి అభివృద్ధి పని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో జరిగిందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే శంకర్ దర్గా అభివృద్ధికి ఏం చేశారు తనతోపాటు స్థానికులు కూడా ప్రశ్నిస్తున్నారని అన్నారు. కురుస ఉత్సవాలకు ఆనాటి ప్రభుత్వం ప్రత్యేక బస్సులను నడిపిందని గుర్తు చేశారు ఈ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. దర్గాకు ఏం చేశామో జీవోలతో సహా తీసుకువచ్చి నిరూపిస్తామని సవాల్ విసిరారు. కావాలని దర్గా అభివృద్ధిని ఎమ్మెల్యే శంకర్ అడ్డుకుంటున్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 50 కోట్ల నిధులను ఎందుకు విడుదల చేయకుండా అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే శంకర్ అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు కానీ అనవసర విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

అభివృద్ధి చేసింది మేమే..

జహంగీర్ పీర్ దర్గా ను అభివృద్ధి చేసింది తామేనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దర్గాలు కనీస వసతులు కూడా కరువైన సమయంలో తాము అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న సమయంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని గుర్తు చేశారు. దర్గా ముందు రోడ్లు కూడా బురదమయంగా ఉండేవని కానీ నేడు చక్కని సిసి రోడ్లతో భక్తులకు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. దర్గాలు మాస్టర్ ప్లాన్ కు సంబంధించి స్థానిక ప్రజలకు ఉపాధి దూరమవ్వకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అవసరమైతే డిజైన్లను మార్చి వారికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చేశామని అంజయ్య అన్నారు. స్థానికులకు ఉపాధి విషయంలో నష్టం జరగకుండా ప్రభుత్వ భూమిని సర్వే చేసి వారికి చూపించడం జరిగిందని అన్నారు. దర్గాలో స్థానికుల అంశంలో కొంత న్యాపరమైన సమస్యలు ఉండేవని వాటికి సంబంధించి నోటీసులు జారీ చేస్తే వంకాయల నారాయణరెడ్డి తదితరులతో చర్చించి వాటిని ఆపడం జరిగిందని గుర్తు చేశారు. దర్గాపై ఆధారపడి జీవిస్తున్న అనేకమంది బీదవారిని ఆదుకునే దిశగా ఆనాటి ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. స్థానికుల పొట్ట మీద కొట్టకుండా వారిని కాపాడే దిశగా ప్రయత్నాలు చేశామని అన్నారు. మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ స్వాస్థలతో శంకుస్థాపన చేశారని అయితే అప్పట్లో ఎన్నికలు రావడంతో అభివృద్ధి పనులు కొనసాగలేదని ఇప్పుడు ఎవరు అభివృద్ధి చేసిన తాము స్వాగతిస్తామని అంజయ్య స్పష్టం చేశారు.

చౌరస్తాలో చర్చిద్దాం రండి..

దర్గా అభివృద్ధి పై షాద్ నగర్ చౌరస్తాలు చర్చిద్దాం రండి అంటూ ఎమ్మెల్యే శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులకు టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సత్యనారాయణ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై తదితర నాయకుల పై అధికార పార్టీ విమర్శిస్తున్న తీరు బాగోలేదని అన్నారు. గత ప్రభుత్వం దర్గా అభివృద్ధి కోసం జారీ చేసిన జీవోలు నిధుల అంశాలను ఆధారాలతో సహా తీసుకువస్తామని దర్గాలో కాకుండా షాద్ నగర్ చౌరస్తాలు చర్చిద్దాం రండి అంటూ సవాల్ విసిరారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్ తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ రైతు భరోసా ఆశ.

**- ప్రతి ఎకరానికి ఇస్తామన్నా రూ. 15000/- రైతు భరోసా ఇవ్వాల్సిందే.**

**- గత రెండు పంటలకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు భరోసా చెల్లించాలి.**

**- కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం.**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్.**



**సత్యమేవ జయతే: టేక్మాల్** స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల సర్వే పేరుతో ఆశ చూపుతోందని జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల హామీలను నెరవేరుస్తామని ప్రకటించారని. కానీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

ప్రతి ఎకరానికి మీరు ఇస్తామన్న రైతులకు ₹15,000/- రైతు భరోసా ఇవ్వాల్సిందే. మహిళలకు ప్రతీ నెల రూ 2.500, పెన్షన్ దారులకు రూ.4000 ఇవ్వలన్నారు. గత రెండు పంటలకి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు భరోసా కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా మీరు చేస్తామన్న రైతు భరోసా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ భయపెట్టి దౌర్జన్యాలు చేస్తే భయపడే ప్రసక్తే లేదు.వాళ్లు చెప్పిన ఆరు గ్యారంటీలు ఇచ్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల పక్షన పోరాడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ గా మారాడని ఆయన విమర్శించారు. ఈనెల జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్. గడిచిన ఏడాది కాలంలోనే లక్ష 30 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ భయపెట్టి దౌర్జన్యాలు చేస్తే భయపడే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల హామీల అమలు అయ్యేవరకు ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు.

# 21న నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు

**ఐక్యంగా సమస్యలు అధిగమించాలి**

**-నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు**



సత్యమేవ జయతే -సంగారెడ్డి బ్యూరో:నాయీ బ్రాహ్మణులు సమస్యలను అధిగ మించేందుకు ఐక్యతను చాటాలని సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో సంగారెడ్డి పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21 మంగళవారం ఉదయం 10 గంటలకు జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘ ఎన్నికల నిర్వహిస్తున్నామని తెలిపారు. 21 నాడు సంఘీయులు అందరూ సమావేశానికి హాజరై పండుగ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. కావున అందరూ నాయిలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ సన్నహక సమావేశంలో దత్తాత్రేయ, సాయినాథ్, మారేపల్లి నర్సింలు, చేర్యాల ఆంజనేయులు, వీరయ్య, రంజోల్ ప్రభు, సత్తయ్య, మురహరి, వీరభద్ర అంజయ్య, శేఖర్, పెంటయ్య, చరణ్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్సై పోచయ్య.



**:సత్యమేవ జయతే రేగోడు:** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పోచయ్య అన్నారు. శనివారం మండలంలోని పోచారం గ్రామంలో ఎస్సై పోచయ్య మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు ఎలాంటి ఫోన్ చేసినా నమ్మి మోసపోకూడదని ప్రజలకు సూచించారు. అదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ పిల్లలపై కేసులు ఉన్నాయని మీ పిల్లల్ని జైల్లో పెడతామని అరెస్టు చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీరు నమ్మి మోసపోకూడదని తెలిపారు. పోలీసులు ఆన్లైన్ కేసు చేయరని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు కూడా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు శ్రీనివాస్, బల్బిమ్, సాయిలు, నర్సింలు, పోచారం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్య నాయకుడి కుమారుడి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నాగల్ గిద్ద**నాగలిగిద్ద మండలం శేరిదామరగిద్ద బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ పాటిల్ ప్రధమ కుమారుడు అదినాథ్ పాటిల్ పుట్టినరోజు సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల సోషల్ మీడియా కన్వీనర్ సూర్య ప్రకాశ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో ఈరోజు టియుఐఎఫ్డిసి ద్వారా 50 లక్షల రూపాయల నిధులతో పాత డిఎస్పి కార్యాలయం 3 ,4 వార్డులలో మరియు 50 లక్షల రూపాయల నిధులతో 9వ వార్డులో సాయిబాబా మందిరంలో నారాయణఖేడ్ పట్టణం లోని దగ్గర నూతన సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతం అని గత పాలకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ పట్టణాన్ని పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు మా ప్రభుత్వంలో నారాయణఖేర్ పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని వారు అన్నారు, నారాయణఖే మున్సిపల్ పట్టణ అభివృద్ధికి నారాయణఖేడ్ మున్సిపల్ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, మాజీద్, నర్సింలు, హనుమాన్లు, సద్దాం, రామకృష్ణ,నాయకులు ఈశ్వరప్ప, వీరన్న, వెంకటేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్త అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నిజాంపేట్ మండలం మునిగే పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద హైమద్ పటేల్ మరణించగా వారి అంత్యక్రియలకు హాజరై వారి కుమారులు బాబా, రఫిక్, ఆరిఫ్ లను శుక్రవారం నాడు పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, లింగం, కాశీరాం, గంగారం, రంజాన్, హాలిమ్ పటేల్, ఆనంద్, నారాయణరెడ్డి, దేవగౌండ తదితరులు ఉన్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం 19 జనవరి 2025

### శనివారం రోజున కౌటాల మండల కేంద్రంలోనీ మాలి సంక్షేమ సంఘ భవనంలో మీటింగ్....



సత్యమేవ జయతే - కౌటాల
శనివారం రోజు కౌటాల మండల కేంద్రంలోనీ మాలి సంక్షేమ సంఘ భవనంలో మాలీల రాష్ట్రస్థాయి రాజ్యాంగబద్ధ రీతిలో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్ర అధ్యక్ష పదవికి మరొకసారి ఎన్నికైన లెండు గురే శ్యామ్ రావు అన్న గారికి, జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సెండే వాసు గార్లను ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో కన్వీనర్ కొండా రాంప్రసాద్, నియోజక వర్గ నాయకులు రామతెంకి నవీన్, దుర్గం వెంకటేష్, కౌటాల మండల అధ్యక్షులు నగపురే బండు పటేల్, ఆదే నాందేవ్ , దుర్గం సందీప్, ఆనంద్, సెందే ముక్తేశ్వర్ నాయకులు పాల్గోన్నారు.

## మాలి సంగ క్యాలెండరు ఆవిష్కరణ



**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం తంగళ్ళపల్లి గ్రామంలో తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం మరియు కాక అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ గారు ముద్రించిన క్యాలెండర్ ని జిల్లా మాల ఐక్యవేదిక దళిత మేధావులు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల నాయకులు తోటి ఆవిష్కరణ చేయడం జరిగింది పెద్దలు గడ్డం వెంకటస్వామి కాక గారు వారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఉమ్మడి రాష్ట్రంలో కాకుండా ఈశాన్య రాష్ట్రాలకు గొప్ప నాయకుడిగా పేద ప్రజలకు సేవలు అందించిన నాయకుడు ప్రతి ఒక్కడు పేదవాడుగా ఉండకూడదని గూడు నీడ లేనివారు ఉండకూడదని చాలా పోరాటం చేసి కార్మిక సోదరులకు పెన్షన్స్ స్కీమ్స్ అదేవిధంగా హైదరాబాద్ పట్టణంలో 75 వేల గృహాలను నిర్మించిన గొప్ప నాయకుడు ఈ దేశంలో పేదరిక నిర్మూలన నిర్మించడం కోసం అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారితో ఈ దేశంలో ప్రతి ఒక్కరూ బడుగు బలహీనవర్గాలు మరియు నా దళిత సోదరులు వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టివ్వాలి అని అడిగిన వెంటనే ఆనాటి ప్రధానమంత్రి ఇంద్ర గాంధీ గారు ఇందిరమ్మ ఇళ్ళను కట్టివడం కాక చదివే అని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఈ ఒక్క సంఘం నుండి చాలామంది మేధావులను లాయర్లుగా డాక్టర్లుగా టీచర్లుగా తయారు చేసినటువంటి యొక్క సంఘము మరి ముందు ముందు ఎన్నో ప్రభుత్వపరంగా పేదవారికి సంక్షేమ పథకాలు అనే విధంగా చూడడమే ధ్యేయంగా ఈ సంఘం పనిచేస్తుందని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ ఈ సంఘానికి ప్రతి ఒక్కరు కార్యక్రమాలకు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నా ఇట్లు మేకల కమలాకర్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎస్సీ సంక్షేమ సంఘం.

**సంగారెడ్డి సత్యమేవ జయతే న్యూస్** తెలంగాణ వైద్య విధాన పరిషత్ సంగారెడ్డి జిల్లా నందు కలిగిన ఆసుపత్రిలో నెలకు ఒక లక్ష రూపాయల జీతం కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేయుటకు క్రింది తెలిపిన పీజీ / డిప్లమా స్పెషాలిటీ కలిగిన వైద్య అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ సూపర్డెంట్ డాక్టర్ సంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .

1). ఏరియా ఆసుపత్రి - పటాన్చెరువు - అనస్థీషియా (మత్తు ) -1, పీడియాట్రిక్స్ (పిల్లల)-1, జనరల్ మెడిసిన్ (సాదారణ మందుల) -1 , ఆర్థోపెడిక్ (ఎముకల)- 1, జనరల్ సర్జరీ (శాస్త్ర చికిత్స)- 1, ఇఎన్టీ (చెవి, ముక్కు, గొంతు)-1,

2). ఏరియా ఆసుపత్రి - జహీరాబాద్ - సైకియాట్రీ (మానసిక రోగ)-1 , అనస్థీషియా (మత్తు) -2, పీడియాట్రిక్స్ (పిల్లల)-1, జనరల్ మెడిసిన్ (సాదారణ మందుల) -2, ఇఎన్టీ (చెవి, ముక్కు, గొంతు)-1, రేడియాలజిస్ట్ (రేడియాలజిస్ట్) -1, ఆర్థోపెడిక్ (ఎముకల)-1, పల్మనరీ మెడిసిన్ (శ్వాస కోశా)-1.

3). ఏరియా ఆసుపత్రి - జోగిపేట - గైనకాలజిస్ట్ (ప్రసూతి)-1, అనస్థీషియా (మత్తు)-1, ఇఎన్టీ (ముక్కు, గొంతు) -1,.

4). ఏరియా ఆసుపత్రి- నారాయణ్ ఖేడ్ -గైనకాలజిస్ట్ (ప్రసూతి) -1, జనరల్ సర్జరీ (శాస్త్ర చికిత్స)-1 , ఇఎన్టీ (చెవి, ముక్కు, గొంతు)-1

దరఖాస్తులు తేదీ : 22.01.2015 నుండి తేదీ : 25.01.2025 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటలకు మధ్య పొందగలరని , దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరి తేదీ 27. 01. 2025 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య విధాన పరిషత్ కార్యాలయములో సమర్పిచాలని సూపర్డెంట్ డాక్టర్ సంగారెడ్డి తెలిపారు.

## భూక్య జంపన్న బిఆర్ఎస్ ములుగు

## నియోజకవర్గ జిల్లా నాయకులు



**సత్యమేవ జయతే - ములుగు** ఈరోజు ఐనవోలు మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి గారు మరియు ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న గారు...

అనంతరం బిఆర్ఎస్ నాయకులు శ్యామ్ గారి పుట్టినరోజు వేడుకకూ హాజరు అయ్యి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాజేష్ రెడ్డి గారు మరియు ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు..

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఎకరంలోపు భూమి ఉన్నవారికి

# కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి.. హరీశ్‌రావు డిమాండ్



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు. అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు కూడా వ్యవసాయ కూలీలే కదా.. వారికి భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కోటి మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ కూలీలకు కూడా భరోసా అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ముందే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో కొత్త బస్ డిపోలు, బస్టాండ్లు..

# కీలక నిర్ణయాలు తీసుకున్న టీజీఎస్ఆర్టీసీ

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ :రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, విస్తరణకు టీజీఎస్ఆర్టీసీ అనుమతినిచ్చింది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశం ముగిసిన అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహాలక్ష్మీ స్కీమ్ కారణంగా ఆర్టీసీ బస్సుల్లో పెరిగిందని.. దీనికి అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్న వాటిని విస్తరిస్తామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.
ఆర్టీసీ బోర్డు సమావేశంలోని కీలక నిర్ణయాలు ఇవే..

1. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ అనుమతులు
2. ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు
3. ములుగు జిల్లా కేంద్రంలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ అనుమతులు
4. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ అనుమతులు
5.ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10 కోట్లు కేటాయిస్తూ అనుమతులు
6. ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు
7. పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95 లక్షలు కేటాయిస్తూ అనుమతులు



8. సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ అనుమతులు
9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే “సరస్వతి పుష్కరాల” దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

# వామ్మో.. అనిపించిన కౌన్సిలింగ్ సమావేశం!

### వీధి వ్యాపారుల సమస్యపై రచ్చ రచ్చ

### రసాభాసగా అర్ధాంతరంగా ముగింపు..

### కాంగ్రెస్, మజిలీస్, బిజెపి కార్పొరేటర్ల నిరసన..

### ఆందోళన నిరసనలతో దద్దరిల్లిన బల్దియా..

**సత్యమేవ జయతే - నిజామబాద్** నిజామాబాద్ : నిజామాబాద్ నగర పాలక సంస్థ చివరి కౌన్సిలింగ్ సమావేశం ఆందోళనలు, నిరసనల మధ్య అర్ధాంతంగా ముగించారు. సమావేశం ప్రారంభానికి ముందు మజ్లిస్ పార్టీ నాయకులు వీధి వ్యాపారుల సమస్య పరిష్కారంపై ఆందోళన చేపట్టారు.
వీధి వ్యాపారుల చిన్న సమస్యపై కౌన్సిలింగ్ సమావేశంలో రచ్చ రచ్చ చేశారు. నగరాభివృద్ధికి సంబంధించిన ఎన్నో అంశాలు ఉన్నా.. అవి పక్కన పెట్టి కేవలం చిన్న సమస్యపై రాద్ధాంతం చేసి అర్ధాంతరంగా ముగించేశారు.శనివారం నిజామాబాద్ నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ దండు నీతి కిరణ్ అధ్యక్షతన కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్ మున్సిపల్ కమిష నర్ దిలీప్ కుమార్, కార్పొ రేటర్లు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు.సమావేశములో గత 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని మేయర్ క్లుప్తంగా వివరించారు. సమావేశములో నగర మేయర్ 39 అంశాలను ప్రవేశ పెట్టిన అంశాలు చదువుతున్న క్రమంలో మజిలీస్ పార్టీ నాయకులు అభ్యంతరం తెలుపుతూ వీధి వ్యాపారుల సమస్య పరిష్కారం తర్వాతనే ఎజెండాలోని అంశాలను ఆమోదించాలని పోడియం వద్ద నిరసన చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా ఎలా వ్యవహరిస్తారు? రోడ్డుపైన ఎక్కడపడితే అక్కడ వీధి వ్యాపారులు చిరు వ్యాపారుల వల్ల తీవ్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ చెప్పారు. ట్రాఫిక్ కు కూడా తీవ్ర అంత రాయం ఏర్పడు తుందని తెలిపారు. వీధి వ్యాపారులకు ఒక ప్రత్యామ్నాయ మార్గం చూయించామని అన్నారు.ప్రత్యామ్నాయ మార్గం చూయిం చకుంటే తప్పు%ొ% కానీ చిన్న సమస్యపై ఇంత రాద్ధాంతం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ వీధి వ్యా పారుల సమస్యపై కౌన్సెలింగ్ సభ్యుల అందరి అభిప్రాయం మేరకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అందులో ప్రజా ప్రతి నిధులను, పలుశాఖ అధి కారులను సభ్యులుగా నియమించి త్వర లోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రత్యేక కమిటీపై బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఒప్పుకున్నారు. కానీ మజ్లిస్ పార్టీ సభ్యులు ససేమిరా ఒప్పుకోకుండా పోడియం పాయింట్ వద్ద నినాదాలు చేస్తూ ఛాంబర్ బయిట నుంచి ఆందోళన చేపట్టారు.వీధి వ్యాపారులను తొలగించవద్దని ఎజెం డాలో తీర్మానించాలినిజామాబాద్ నగరంలోని వీధి వ్యాపారులు చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మాస్టర్ ప్లాన్ వచ్చేంత వరకు రోడ్డుపై నుంచి తొలగించకుండా ఎజెండాలో తీర్మానించాలని మజిలీస్ పార్టీ కార్పో రేటర్లు డిమాండ్ చేశారు. ఇందుకు బిజెపి , బీఆర్ ఎస్ కార్పోరేటర్లు ఒప్పు కోలేదు. దీంతో మజిలీస్ పార్టీ కార్పోరే టర్లుబయటకు వెళ్లి సమావేశం హాలు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో కౌన్సిలింగ్ సమావేశంలో ఆందోళన నిరసనల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.



**అర్ధాంతరంగా సమావేశం ముగించడం పై బిజెపి కార్పొరేటర్ల ఆందోళన**
కౌన్సెలింగ్ సమావేశంలో ఎజెండాలోని అంశాలు ఆమోదం తెలపకుండానే అభ్యంతరంగా సమావేశాన్ని ఎలా ముగిస్తారని ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, బిజెపి కార్పొ రేటర్లు చాంబర్ బయట బైటాయించి నుంచి నిరసనచేశారు. మేము వీధి వ్యాపారులకు వ్యతిరేకం కాదని వీధి వ్యాపారుల సమస్య పరిష్కారానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాల మేరకు సమస్య పరి ష్కారానికి కృషి చేయాలని తెలిపినట్లు తెలిపారు.కానీ మాస్టర్ ప్లాన్ వచ్చేంతవరకు వీధి వ్యాపారులను తొలగించేది లేదని ఎజెండాలో తీర్మానం చేపట్టాలని మజ్లిస్ వారి డిమాండ్ ని ఖండించారు. రోడ్డుపైన కూరగాయల వ్యాపారం మొదలుకొని చిరు వ్యాపారులు తోపుడుబండ్లతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.
నగర అభివృద్ధిపై చర్చించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి.. కానీ చిన్న సమస్యపై ఇంత రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు అన్నారు. సభ్యుల ఆమోదం లేకుండా అర్ధాంతరంగా సమావేశం ఎలా ముగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నగర మెయర్ దండు నీతు కిరణ్కౌన్సిలింగ్ సమావేశంలో 39 అంశాలను ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదంతో ఆమోదించినట్టు నగర మేయర్ దండు నీతి కిరణ్ తెలిపారు. గత 5 సంవ త్సరాల అభివృద్ధిలో భాగస్వాములైన మాజీ ఎమ్మెల్యే బిగాల, గణేష్ గుప్తకి, ఎంపీనగర ఎమ్మె ల్యే ధన్ పాల్ సూర్యనా రాయణ కి, మాజీ ఎమ్మె ల్సిలు, కార్పొ రేటర్లు, అధికారులకు నగర మేయర్ దండు నీతూ కిరణ్, ధన్య వాదాలు తెలిపారు.వీధి వ్యాపారుల సమస్యపై రచ్చ రచ్చరోడ్డుపైనే వ్యాపారం చేసే వీధి వ్యాపారులు చిరు వ్యాపారుల సమస్య పై కౌన్సిలింగ్ సమావేశంలో రసాబసాగా కొనసాగింది. నగర అభివృద్ధికి సంబం ధించిన పలు అంశాలపై చర్చ చేయాల్సినప్పటికీ ఎలాంటి చర్చ జరగకుం డానే సమావేశం ముగిం చడం పై కాంగ్రెస్ కార్పో రేటర్లు మండిపడ్డారు. నగర అభివృద్ధికి సంబం ధించి కార్పోరేటర్లకు మాట్లాడే అవకాశం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఏట్టకేలకు చిన్న సమస్యపై ఆందో ళనలు నిరసన మధ్య కౌన్సిలింగ్ సమావేశాన్ని మమా అనిపించారు.
చిట్ట చివరి కౌన్సిలింగ్ సమావేశం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ భద్ర త మధ్య సమావేశాన్ని నిర్వహించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు

## అందించిన డిసిసి ప్రధాన కార్యదర్శి

**సత్యమేవజయతే నారాయణఖేడ్** మనుర్ మండల పరిధిలోని శెల్గిర తాండ నివాసి మెగవత్ లక్ష్మణ్ గారి సిఎంఆర్ఎఫ్ చెక్కు 18500/- రూపాయల చెక్కులను శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కును అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అర్జున్,తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు





**సత్యమేవజయతే హన్మకొండ** హనుమకొండలో గల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం రోజున సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందించిన డిసిసి ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతేనారాయణఖేడ్**మనుర్ మండల పరిధిలోని శెల్గిర తాండ నివాసి మెగవత్ లక్ష్మణ్ గారి సిఎంఆర్ఎఫ్ చెక్కు 18500/- రూపాయల చెక్కులను శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కును అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అర్జున్,తదితరులు పాల్గొన్నారు

## రామ జన్మభూమి ట్రస్టు సభ్యులను కలవనున్న టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**విమానాశ్రయంలో బి ఆర్ నాయుడుకు స్వాగతం పలికిన అధికారులు , పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అయోధ్యకు బిఆర్ నాయుడు శనివారం ,ఆదివారం,సోమవారం 3రోజులపాటు అయోధ్య, ప్రయాగ రాజ్ లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న బిఆర్ నాయుడు
టీటీడీ తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు ఆదివారం ఉదయం శ్రీరామ మందిరము లో పూజ కార్యక్రమాలు నిర్వహించి వస్త్రాలు అందజేస్తారు.

## పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి




### అదిలాబాద్ జిల్లా పాలన అధికారి రాజార్షీ షా

**సత్యమేవ జయతే- అదిలాబాద్** జిల్లా పాలనాధికారి రాజర్షి షా శనివారం తన క్యాంప్ కార్యాలయం నుండి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు దిశా నిర్దేశం చేశారు.శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన క్యాంప్ కార్యాలయం నుండి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలంటే వచ్చే నెలన్నర రోజులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించి , చదువు పైనే దృష్టిసారించేలా చూడాలని అన్నారు. ఉదయం 5.00 గంటల కు నిద్ర లేపి చదువుకోవాలని చెప్పాలని, పరీక్షలు అయ్యేంతవరకు వేరే పని చెప్పకూడదని, ఇంట్లో పనులు, వేరే ఇతర పనులు చెప్పకుండా కేవలం చదువు పైనే దృష్టి కేంద్రీకరించేలా చూడాలని, %ుఎ%, మొబైల్ చూడనివ్వకూడదని తెలిపారు. విద్యార్థులు ఇంట్లో ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, దీనివల్ల ప్రశాంతంగా చదువుకొని పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి బాసర ఐఐటి లో సీట్లు సాధించవచ్చని , భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, అందుకు తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ మీ పాప, బాబు ఎలా చదువుతున్నారు ? బాగా చదువుతారా ? ఇంట్లో ఎలా ఉంటారు ? తదితర అడిగి తెలుసుకొని విద్యార్థులు బాగా చదివేందుకు మీ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.
టెలి కాన్ఫరెన్స్ లో పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు 4045 మంది పాల్గొన్నారని, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పదవతరగతి విద్యార్థుల వివరాలు, సిలబస్ వివరాలు, వేకప్ కాల్స్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని జిల్లా కలెక్టర్ స్వయంగా తానూ ఉదయం 5 గంటల లేచి 7 గంటల వరకు చదివి పాఠశాలకు వెళ్లేదని క్రమబద్ధంగా పాఠ్యాంశాలను నేర్చుకొని ఈ రోజు మీ ముందు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నానని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివించాలని పదవతరగతి లో మంచి ఫలితాలు సాధించి బాసర ఐఐటి కళాశాలలో సీట్లు సంపాదించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరును కలెక్టర్ అభినందించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, డీసీబీ సెక్రటరీ గజేందర్, ఆరోగ్య పాఠశాల అనుసంధాన కర్త అజయ్, విద్యార్థులు తల్లిందండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు, గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ దాదాపు పూర్తి

### ఈ నెల 21 నుండి గ్రామసభలు.

### లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ

### డేటా ఎంట్రీ ఈ నెల 21 నుండి 25 వరకు.

### పథకాల అమలు ప్రారంభం జనవరి 26.

### ప్రభుత్వ పథకాల అమలు సర్వేపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వీడియో కాన్ఫరెన్స్.



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి ప్రవేశపెట్టనున్న ప్రభుత్వ పథకాల అమలు కోసం చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేను నిర్మిత వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.శనివారం జిల్లాలోని నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు ,ఆర్డీవోలు, పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల మంజూరు, కోసం జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల లో జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వే కార్యక్రమం దాదాపు పూర్తి అయ్యిందని ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు.అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. రైతు భరోసా సాగు భూములకు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందున పంటలు సాగు చేసే భూములన్నిటికీ రైతు భరోసా అందించేలా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే దాదాపు నూరుశాతం పూర్తిఅయినది తెలిపారు .సూపర్ చెక్ పూర్తి చేయాలి. తప్పులు,లోపాలను సరిదిద్దడానికి కలెక్టర్ల లాగిన్లో ఆప్షన్ ఇవ్వబడుతుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి దశలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయునట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ భూములు లేని నిరుపేద రైతు కూలీలకు ప్రభుత్వం ఆత్మీయ భరోసా ద్వారా అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గైడ్లైన్స్ ప్రకారం ఆయా పథకాలకు లబ్ధిదారులను గ్రామసభలో చర్చించి ఇలాంటి ఫిర్యాదులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 600 గ్రామాలకు గాను 272 గ్రామాలు సర్వే పూర్తయినట్లు తెలిపారు. రైతుబంధుకు అర్హత గల 7, 63,049 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటివరకు వ్యవసాయ యోగ్యం కానీ 4936 ఎకరాల భూమి గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 21 నుండి జరిగే గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు ప్రకటించనున్నట్లు తెలిపారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 2023-24 సంవత్సరములు 20 రోజుల పని దినాలు పూర్తిచేసిన 25 వేల మంది కూలీలను గుర్తించడం ఈ పథకంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ అర్హత గల జాబ్ కార్డు ఉన్న మహిళల బ్యాంకు ఖాతాలు మాత్రమే సేకరించి ఫీడ్ చేసుకోవాలని అధికారులకు రేషన్ కార్డులో సర్వే జిల్లాలో దాదాపు పూర్తి అయినట్లు తెలిపారు 26,158 మంది దరఖాస్తు సోదరులకు 22,792 దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయినట్లు తెలిపారు. రేషన్ కార్డుల సర్వే 87% పూర్తిఅయింది . నిర్ణీత వ్యవధిలోగా క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేసి 21 తేదీ నుండి జరిగే గ్రామసభలలో అన్ని పథకాల గురించి లబ్ధిదారుల ఎంపిక పై చర్చించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, డి ఏ ఓ శివప్రసాద్, డిపిఓ సాయి బాబా, హౌసింగ్ పీడీ చలపతిరావు, డి సి యస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ భద్రతా ఏర్పాట్లను సమీక్షించుకొని మెరుగుపరుచుకోవాలి: సీపీ సుధీర్ బాబు




### సీసీటీవీ కెమెరాల ద్వారా , ఇతర ఆధునిక టెక్నాలజీ తోడుతో బ్యాంకు దోపిడీలు, దొంగతనాల వంటి నేరాలను నివారించవచ్చు.

**సత్యమేవ జయతే- ఎల్బీనగర్** రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి మరియు బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుధీర్ బాబు రాచకొండ పరిధిలోని అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు మరియు ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ... బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు మరియు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని మరియు వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత యొక్క బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపు లోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు మరియు అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఇటీవలి ఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులను తమ అధికారులు సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించినట్లు పేర్కొన్నారు. నాణ్యత లేని బ్యాంకు భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు మరియు లాకింగ్ వ్యవస్థ, సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా లేకపోవడం లేదా అసలు నియమించుకోకపోవడం, పాత కాలం నాటి అలారం వ్యవస్థ, సీసీటీవీలు లేకపోవడం, డేటా ఫుటేజ్ సింగిల్ బ్యాకప్ మాత్రమే ఉండడం వంటి లోపాలు కలిగిన బ్యాంకులను గుర్తించి, తీసుకోవలసిన చర్యలను కమిషనర్ బ్యాంకుల ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ బ్యాంకుల ప్రతినిధులకు భద్రతా పరమైన మౌలిక సదుపాయాల గురించి పలు విలువైన సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో అవసరమైన అన్నిచోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని, దొంగతనాల వంటి నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడటమే కాక బ్యాంకు దోపిడీల వంటి తీవ్రమైన నేరాల పరిశోధనలో సీసీటీవీ ఫుటేజ్ అతి ముఖ్యమైన సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బ్యాంకు ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లు, క్యాష్ కౌంటర్లు మరియు స్ట్రాంగ్ రూమ్‌లతో సహా అన్ని ముఖ్యమైన ప్రాంతాలను కవర్ చేసేలా 24/7 పనిచేసే సీసీటీవీ కెమెరాలు అమర్చాలని, ఫుటేజ్ క్లౌడ్ నిల్వ (ప్రత్యామ్నాయ నిల్వ) ఉండేలా చూసుకోవాలని మరియు బ్యాటరీతో పనిచేసే స్టోరేజ్ కలిగిన రహస్య కెమెరాలను అమర్చాలని సూచించారు. తెలంగాణ ప్రజా భద్రతా చట్టంలో నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ట్రెజరీ యొక్క సాంకేతిక భద్రత %=దీ×% సూచించిన కనీస ప్రమాణాల కంటే తక్కువగా ఉండకూడదని పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు నిరోధించడానికి కిటికీలకు గ్రిల్స్ ఉండాలని, వాహన దాడులను నిరోధించడానికి కంచెలు, గేట్లు, బొల్లార్డ్‌లు మరియు వాహన బారికేడ్‌ల వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనధికారిక యాక్సెస్ నిరోధించడానికి ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, నూతన భద్రతాపరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. తమ బ్యాంకులను సైబర్ నేరగాళ్ళ నుంచి రక్షించుకోవడానికి తమ సాఫ్ట్వేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని అంతేకాకుండా సూచించారు. ఏటీఎంలలో డబ్బు నింపే వాహనాలకు రక్షణగా నిర్దేశిత నియమాలకు అనుగుణంగా శిక్షితులైన సిబ్బందిని కాపలాగా పంపాలని ప్రత్యేకంగా సూచించారు.బ్యాంకుల భద్రత కోసం పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అవాంచిత సంఘటనలు తమ దృష్టికి రాగానే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ డిసిపి మల్కాజ్గిరి పద్మజ డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటి 1 రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్బి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహనాల నెంబర్ ప్లేట్స్‌కు ఇన్ని రంగులు ఎందుకో తెలుసా? వాటి అర్థం ఏంటి?

న్యూఢిల్లీ: మన దేశంలో వాహనాల నంబర్ ప్లేట్స్ కలర్స్ రకరకాలుగా ఉంటాయి. నంబర్ ప్లేట్స్ వివిధ రంగుల్లో ఎందుకు ఉంటాయో మీరెప్పుడైనా గమనించారా? వాటి అర్థం ఏంటో తెలుసా..? వివిధ రంగుల్లో ఉండే నంబర్ ప్లేట్లు అధికారులు, వాహనాలు దేనిని ఉద్దేశించి ఉన్నాయో తెలుపుతాయి. మరి ఆ నంబర్ ప్లేట్ల అర్థం ఏంటో తెలుసుకుందాం..

భారతదేశంలో మీరు కొత్త వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడల్లా అది రవాణా శాఖ ద్వారా నమోదు చేయబడుతుంది. బదులుగా డిపార్ట్‌మెంట్ మీ వాహనానికి తెలుపు రంగులో ఉండే నంబర్ ప్లేట్‌ను జారీ చేస్తుంది. కానీ, మీ వాహనం కొనుగోలు చేసే ఉద్దేశ్యం వేరేది అయితే, మీ వాహనం నంబర్ ప్లేట్ రంగు కూడా మారుతుంది. మీరు నలుపు, నీలం, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, తెలుపు రంగులలో ఈ నంబర్ ప్లేట్లను ఉండటం చూసే ఉంటారు. ఈ కలర్స్ నంబర్ ప్లేట్ల అర్థం ఏమిటో తెలుసా? భారతదేశంలో ఉపయోగించే వివిధ రంగుల నంబర్ ప్లేట్ల గురించి తెలుసుకుందాం.భారతదేశంలో మీరు కొత్త వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడల్లా అది రవాణా శాఖ ద్వారా నమోదు చేయబడుతుంది. బదులుగా డిపార్ట్‌మెంట్ మీ వాహనానికి తెలుపు రంగులో ఉండే నంబర్ ప్లేట్‌ను జారీ చేస్తుంది. కానీ, మీ వాహనం కొనుగోలు చేసే ఉద్దేశ్యం వేరేది అయితే, మీ వాహనం నంబర్ ప్లేట్ రంగు కూడా మారుతుంది. మీరు నలుపు, నీలం, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, తెలుపు రంగులలో ఈ నంబర్ ప్లేట్లను ఉండటం చూసే ఉంటారు. ఈ కలర్స్ నంబర్ ప్లేట్ల అర్థం ఏమిటో తెలుసా? భారతదేశంలో ఉపయోగించే వివిధ రంగుల నంబర్ ప్లేట్ల గురించి తెలుసుకుందాం..

ఇండియన్ ఎంబ్లెమ్ ఉండే రెడ్ నంబర్ ప్లేట్లు: భారత ప్రభుత్వ చిహ్నం ఉండే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లను కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలకు ఉపయోగిస్తారు. వీటిని ఉన్నత స్థాయి అధికారులు, ప్రముఖులు వాడేందుకు అనుమతి ఉంటుంది.

ఇండియన్ ఎంబ్లెమ్ ఉండే రెడ్ నంబర్ ప్లేట్లు: భారత ప్రభుత్వ చిహ్నం ఉండే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లను కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలకు ఉపయోగిస్తారు. వీటిని ఉన్నత స్థాయి అధికారులు, ప్రముఖులు వాడేందుకు అనుమతి ఉంటుంది.

రెడ్ నంబర్ ప్లేట్లు: ఈ రెడ్ కలర్ నంబర్ ప్లేట్ టెంపరరీ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. వీటిని టెస్టింగ్ కోసం ఉపయోగిస్తారు. అధికారికంగా రిజిస్ట్రేషన్ కాని వాహనాలకు ఈ కలర్ నంబర్ ప్లేట్‌లను కేటాయిస్తారు.

రెడ్ నంబర్ ప్లేట్లు: ఈ రెడ్ కలర్ నంబర్ ప్లేట్ టెంపరరీ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. వీటిని టెస్టింగ్ కోసం ఉపయోగిస్తారు. అధికారికంగా రిజిస్ట్రేషన్ కాని వాహనాలకు ఈ కలర్ నంబర్ ప్లేట్‌లను కేటాయిస్తారు.

బాణం గుర్తు ఉన్న నంబర్ ప్లేట్లు: ఇక కొన్ని వాహనాలకు బాణం గుర్తుతో ఉన్న నంబర్ ప్లేట్లు ఉండటం చూసే ఉంటాము. ఇవి సైన్యం, ఆర్మీ, అలాగే నేవీ సాయుధ దళాలకు చెందిన వాహనాలకు ఉంటుంది. వీటిని రక్షణ శాఖ జారీ చేస్తుంది. ఈ కలర్ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ ఉండవు. ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుంది. స్పెషల్ లేన్స్ లేదా రూట్లకు యాక్సెస్ మంజూరు చేస్తారు.

బాణం గుర్తు ఉన్న నంబర్ ప్లేట్లు: ఇక కొన్ని వాహనాలకు బాణం గుర్తుతో ఉన్న నంబర్ ప్లేట్లు ఉండటం చూసే ఉంటాము. ఇవి సైన్యం, ఆర్మీ, అలాగే నేవీ సాయుధ దళాలకు చెందిన వాహనాలకు ఉంటుంది. వీటిని రక్షణ శాఖ జారీ చేస్తుంది. ఈ కలర్ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ ఉండవు. ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుంది. స్పెషల్ లేన్స్ లేదా రూట్లకు యాక్సెస్ మంజూరు చేస్తారు.

బ్లూ నంబర్ ప్లేట్లు: విదేశీ దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాలు లేదా కాన్సులేట్లకు చెందిన వాహనాలకు ఈ బ్లూ కలర్ నంబర్ ప్లేట్లు ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లను విదేశాంగ శాఖ జారీ చేస్తుంది. దౌత్యవేత్త దేశ లోగో లేదా చిహ్నంతో పాటు తెలుపు అక్షరాలు, సంఖ్యలు వీటిపై ఉంటాయి.

బ్లూ నంబర్ ప్లేట్లు: విదేశీ దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాలు లేదా కాన్సులేట్లకు చెందిన వాహనాలకు ఈ బ్లూ కలర్ నంబర్ ప్లేట్లు ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లను విదేశాంగ శాఖ జారీ చేస్తుంది. దౌత్యవేత్త దేశ లోగో లేదా చిహ్నంతో పాటు తెలుపు అక్షరాలు, సంఖ్యలు వీటిపై ఉంటాయి.

బ్లాక్ నంబర్ ప్లేట్లు: ఈ బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు సెల్ఫ్ డ్రివెన్ రెంటర్ కమర్షియల్ వెహికల్స్‌కు ఉంటాయి. వీటిని వాణిజ్య అవసరాల కోసమే ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ వాహనాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

బ్లాక్ నంబర్ ప్లేట్లు: ఈ బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు సెల్ఫ్ డ్రివెన్ రెంటర్ కమర్షియల్ వెహికల్స్‌కు ఉంటాయి. వీటిని వాణిజ్య అవసరాల కోసమే ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ వాహనాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

గ్రీన్ నంబర్ ప్లేట్లు: ఎలక్ట్రిక్ వాహనాలకు గ్రీన్ నంబర్ ప్లేట్లను మంజూరు చేస్తారు. వాహనం రకంతో సంబంధం లేకుండా, అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ నంబర్ ప్లేట్లను కేటాయిస్తారు అధికారులు. ఈ ప్లేట్‌పై అక్షరాలు, కోడ్ తెలుపు రంగులో ఉంటాయి.

గ్రీన్ నంబర్ ప్లేట్లు: ఎలక్ట్రిక్ వాహనాలకు గ్రీన్ నంబర్ ప్లేట్లను మంజూరు చేస్తారు. వాహనం రకంతో సంబంధం లేకుండా, అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ నంబర్ ప్లేట్లను కేటాయిస్తారు అధికారులు. ఈ ప్లేట్‌పై అక్షరాలు, కోడ్ తెలుపు రంగులో ఉంటాయి.

తెలుపు నంబర్ ప్లేట్: వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లు ఎక్కువగా తెలుపు రంగు నంబర్ ప్లేట్లను వాడతారు. ఇవి నాన్-కమర్షియల్ ప్రైవేట్ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లపై అక్షరాలు రాష్ట్ర కోడ్, జిల్లా కోడ్, వాహన యూనిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను సూచిస్తాయి.

తెలుపు నంబర్ ప్లేట్: వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లు ఎక్కువగా తెలుపు రంగు నంబర్ ప్లేట్లను వాడతారు. ఇవి నాన్-కమర్షియల్ ప్రైవేట్ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లపై అక్షరాలు రాష్ట్ర కోడ్, జిల్లా కోడ్, వాహన యూనిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను సూచిస్తాయి.

పసుపు రంగు నంబర్ ప్లేట్లు: టాక్సీలు, బస్సులు, ట్రక్కులు వంటి కమర్షియల్ వెహికల్స్ నంబర్ ప్లేట్లు పసుపు రంగులో ఉంటాయి. వీటిపై అక్షరాలు, సంఖ్యలు నలుపు రంగుతో ఉంటాయి. వీటిపై వైట్ ప్లేట్స్ మాదిరిగానే రాష్ట్రం, జిల్లా కోడ్‌ను సూచించే నంబర్స్ ఉంటాయి.పసుపు రంగు నంబర్ ప్లేట్లు: టాక్సీలు, బస్సులు, ట్రక్కులు వంటి కమర్షియల్ వెహికల్స్ నంబర్ ప్లేట్లు పసుపు రంగులో ఉంటాయి. వీటిపై అక్షరాలు, సంఖ్యలు నలుపు రంగుతో ఉంటాయి. వీటిపై వైట్ ప్లేట్స్ మాదిరిగానే రాష్ట్రం, జిల్లా కోడ్‌ను సూచించే నంబర్స్ ఉంటాయి.











# వెంటాడిన విషాదం.. నాలుగేళ్ల మనవడిని బలితీసుకున్న బాల్కనీ.. 4ఏళ్లకు తాతయ్య ..



తెల్లవారుజామున 2 గంటల సమయంలో జంబలాల్ అపార్ట్ మెంట్ 8వ అంతస్తు నుంచి ఒక్కసారిగా దూకేశాడు. పెద్ద శబ్ధం రావడంతో అది విన్న అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వచ్చి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధుడు కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు,అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వైద్యులు అప్పటికే కటోథియా మృతి చెందినట్లు నిర్ధారించారు.సాధారణంగానే మన అందరి ఇళ్లలోనూ మనవడు, మనవరాలు అంటే అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలకు ఎనలేని ప్రేమ, అనురాగం. ఇక తాతా మనవడి మధ్య అనురాగం వెలకట్టలేనిది. మనవడితో పాటు ఆ తాతయ్య కూడా చిన్నపిల్లవాడిగా మారిపోతాడు. మనవడితో కలిసి ఆడుతూ పాడుతూ తమ వృద్ధాప్యాన్ని కూడా మర్చిపోతుంటారు. అలాంటిది ఓ తాతయ్యకు తీరని దుంఖం ఎదురైంది. తన నాలుగేళ్ల మనవడు ప్రమాదవశాత్తు వీరుంటున్న అపార్ట్‌మెంట్ 8వ అంతస్తు నుండి కిందపడి మరణించాడు. దాంతో ఆ తాతయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గత నాలుగేళ్లుగా మనవడి జ్ఞాపకాలతోనే గడుపుతున్నాడు.. చివరకు ఆ 69ఏళ్ల తాతయ్య కూడా అపార్ట్‌మెంట్ 8 అంతస్తు నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన తమిళనాడు రాష్ట్రంలో వెలుగు చూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..తమిళనాడు రాజధాని చెన్నైలోని వెప్పరిలో 69 ఏళ్ల వ్యక్తి ఎనిమిదో అంతస్తు నుంచి కిందపడి మృతి చెందాడు. మనవడు చనిపోవడంతో మనస్తాపానికి గురైన 69 ఏళ్ల వృద్ధుడు తన అపార్ట్‌మెంట్ 8వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా కుటుంబ సభ్యులు విలపిస్తూ చెప్పారు. 69 ఏళ్ల కటోథియా అనే వృద్ధుడు చెన్నైలోని వేప్పేరికి చెందినవాడు. అదే ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. అతను వ్యాపారవేత్త. వేప్పరిలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని 8వ అంతస్తులో భార్య, ఇద్దరు కూతుళ్లతో కలిసి నివాసం ఉండేవాడు.అతని పెద్ద కూతురు కొడుకు నాలుగేళ్ల దర్శన్ అంటే అతనికి ఎంతో ఇష్టం. సమయం దొరికిన ప్రతి సారి మనవడితోనే కాలక్షేపం చేసేవాడు. అయితే, 2020లో ఇంట్లో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు దర్శన్ 8వ అంతస్తులోని అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి పడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కటోథియా తన మనవడి మరణాన్ని తట్టుకోలేక పోయాడు. రోజులు గడుస్తున్నప్పటికీ అతడు ఆ బాధలోంచి బయటపడలేక పోయాడు. ఎంతమంది వైద్యులకు చూపించినా, ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోయింది. ఎప్పుడూ మనవడితో మాట్లాడుతున్నట్టుగానే ఉండేవాడని, ఇంట్లో అందరూ నిద్రపోయిన తరువాత బాల్కనీలో ఒక్కడే నిశ్శబ్ధంగా కూర్చోవటం చేసేవాడని, ఈ బాల్కనీ తన మనవడిని బలితీసుకుందని ఎప్పుడూ ఆవేదనగా ఉండేవాడని కుటుంబ సభ్యులు వివరించారు.

# రోడ్డు రోలర్ శబ్దాన్ని భూకంపంగా పొరబడి.. స్కూల్ కిటికీలోంచి దూకేసిన విద్యార్థులు! తర్వాత జరిగిందిదే..




న్యూఢిల్లీ:స్కూల్ భవనం పక్కనే రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రోడ్డు రోలర్ అక్కడ పనులు చేస్తుంది. అయితే పక్కనే ఉన్న ప్రభుత్వ స్కూల్లోని పిల్లలు ఆ శబ్ధాలను విన్నారు. పైగా వారి టేబుళ్లు, పుస్తకాలు కూడా ప్రకంపనలకు కదలడం గమనించారు. అంతా వారంతా భూకంపం వచ్చిందని పొరబడి.. అమాంతం స్కూల్ భవనం కిటికీలోంచి కిందకి దూకేశారు. ఆ తర్వాత ఏం జరిగిందంటే.. రోడ్డు నిర్మాణ పనుల్లో ఉన్న రోడ్డు రోలర్ శబ్ధాన్ని విని పక్కనే ఉన్న స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులు భూకంపంగా పొరబడ్డారు. అంతే.. స్కూల్ భవనం పడిపోతుందన్న భయంతో హాహాకారాలు చేసుకుంటూ బయటకు పరుగులు తీశారు. కొందరైతే ఏకంగా తరగతి గది కిటికీ తలుపులు తెరచి అందులో నుంచి కిందికి దూకేశారు. దీంతో ఆ విద్యార్థులంతా చావుబతుకుల మధ్య పోరాడుతున్నారు. ఈ విచిత్ర ఘటన పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్సులోని జహానియన్, ఖనేవాల్ జిల్లాలో బుధవారం (డిసెంబర్ 19) చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో లాహోర్‌కు 350 కిలోమీటర్ల దూరంలోని ఖనేవాల్ జిల్లాలోని జహానియన్‌లో ఓ పాఠశాల ఉంది. అందులో 12 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు చదువుతున్నారు. అయితే బుధవారం విద్యార్థులంతా తరగతి గదిలో ఉండగా వారికి కంపనాలు పోలిన ధ్వనులు వినిపించాయి. స్కూల్ పక్కనే ఉన్న రహదారి నిర్మాణ పనులలో భాగంగా రోడ్ రోలర్ కారణంగా ఈ విధమైన శబ్దం వినిపించింది. సరిగ్గా అదే సమయానికి తరగతి గదిలో టీచర్లు కూడా లేకపోవడంతో పిల్లలంతా రోడ్డు రోలర్ శబ్ధాలను భూకంపంగా భావించారు. దీంతో భూకంపం వస్తుందని, స్కూల్ భవనం కూలిపోవచ్చని భావించి ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికలు ఒక్కసారిగా భయంతో మొదటి అంతస్తునుంచి కిందకు మెట్ల మార్గంలో పరుగులు తీశారు. వీరిలో ఎనిమిది మంది భవనం మొదటి అంతస్తు కిటికీలో నుంచి కిందకి దూకేశారు.దీంతో తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని దవాఖానకి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో ఓ బాలిక మాట్లాడుతూ.. 'మేము క్లాస్‌రూమ్‌లో దాదాపు 20 మంది ఉన్నాం. ఉన్నట్లుండి మా క్లాస్ రూంలోని వస్తువులు, పరిసరాలు కదులుతున్నట్లు అనిపించింది. పెద్ద శబ్దం కూడా విన్నాం. ఇది భూకంపం అనుకుని, పైకప్పు కూలిపోతుందన్న భయంతో కొంతమంది అమ్మాయిలు కిటికీలో నుంచి దూకేశారు. వాళ్లను చూసి నేను కూడా దూకేశాను' అని చెప్పింది. ఇక ఈ ఘటనపై పంజాబ్ ముఖ్యమంత్రి మర్యమ్ నవాజ్ స్పందిస్తూ.. గాయపడిన బాలికలకు సాధ్యమైనంత మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆరోగ్య అధికారులను ఆదేశించారు.

# ఈ సంవత్సరంలో ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించిన ఇస్రో సాధించిన విజయాలు ఇవే..

న్యూఢిల్లీ: భారత్ గత ఏడాది చైనాను దాటి అత్యధిక జనాభా గల దేశమైందని ఐక్యరాజ్య సమితి అంచనాలు చెబుతున్నాయి. 145 కోట్ల జనాభా మార్కును చేరుకున్నాక, ఇక జనాభా పెరుగుదలకు ఈ దేశం ప్రాధాన్యం ఇవ్వదని అనుకోవడం సహజం. కానీ ఇప్పుడు జనాభా పెంపుపై చర్చ మరింత పెరిగింది.ఇటీవలే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల ప్రజలు ఎక్కు మంది పిల్లల్ని కనాలంటూ పిలుపునిచ్చారు.ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టింది. ఇంతకుముందు, ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. కానీ, ఇటీవల ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనను రద్దు చేసింది.అంతే కాకుండా, తక్కువ సంతానోత్పత్తి రేటు.. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కువ మంది పిల్లలను కనేందుకు ప్రోత్సాహకాలు అందించాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం కూడా త్వరలో ఇలాంటి నిర్ణయాన్ని అమలు చేయబోతోందని కొన్ని కథనాలు చెబుతున్నాయి.మరో పొరుగు రాష్ట్రం తమిళనాడు కూడా ఇదే తరహా విధానాలను అమలు చేసే ఆలోచనలో ఉంది.భారత్‌లో సంతానోత్పత్తి రేటు కొన్ని దశాబ్దాలుగా తగ్గుతూ వస్తోంది. 1950లో సగటున ఒక మహిళ 5.7 మంది పిల్లలను కంటే, ప్రస్తుతం ఆ సగటు రెండుకు పడిపోయింది.17 రాష్ట్రాలలో ఈ సగటు జనాభా స్థిరీకరణ స్థాయి కంటే తక్కువగా ఉంది. స్థిరీకరణ స్థాయి అంటే జనాభా సంఖ్యలో భారీ పతనం లేకుండా ఉండేందుకు అవసరమైన జననాల రేటు.ప్రస్తుతం దక్షిణాదిలోని 5 రాష్ట్రాల సగటు సంతానోత్పత్తి రేటు 1.6 కన్నా తక్కువగా ఉంది. కర్ణాటకలో సంతానోత్పత్తి రేటు 1.6, తమిళనాడులో 1.4గా ఉంది.అంటే ఈ రాష్ట్రాలలో సంతానోత్పత్తి రేట్లు అనేక యూరప్ దేశాలతో సమానంగా కానీ అంతకంటే తక్కువ కానీ ఉన్నాయి.అయితే దేశంలో మారుతున్న జనాభా గణాంకాలు ఎన్నికల ప్రాతినిధ్యం, రాష్ట్రాలవారీ పార్లమెంట్ స్థానాలు, కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి.ఆర్థికంగా కొన్ని ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉంటూ దేశ ఆదాయం పెంపులో తమ వంతు పాత్ర పోషిస్తున్నా జనాభా నియంత్రణ విధానాల వల్ల తాము మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని దక్షిణ రాష్ట్రాలు భావిస్తున్నాయి. జనాభా ఆధారంగా కేంద్రం నుంచి వచ్చే నిధుల వాటాలో నష్టపోతున్నామని ఈ రాష్ట్రాలు భావిస్తున్నాయని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ గోలి 'బీబీసీ'తో చెప్పారు.పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ప్రణాళికసై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ విధానంలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన చేపడతారు. అప్పుడు ఆర్థికంగా సంపన్నంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశాలుంటాయి.కేంద్రం ఇచ్చే నిధులను జనాభా పరంగా కేటాయిస్తే అప్పుడు ఆర్థిక ఇబ్బందులు రెట్టింపవడంతో పాటు విధానాల రూపకల్పన కష్టతరం అవుతుందని దక్షిణాది రాష్ట్రాలు భావిస్తున్నాయి.2022నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాలు ఎక్కువ పార్లమెంటు సీట్లు దక్కించుకుంటే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు సీట్లను నష్టపోయే అవకాశాలున్నాయి.ఇది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రభావం చూపుతుందని పరిశీలకులు కేఎస్ జేమ్స్, శుభ్ర కృతి అంచనా వేస్తున్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా అనేక మంది బీజేపీ నాయకులు నిధుల కేటాయింపు, పార్లమెంటు సీట్ల కేటాయింపులలో మార్పుల ప్రక్రియలో తొందరపడబోమనే సూచనలు ఇచ్చారు.'వాస్తవానికి రాష్ట్రాలు ఈ అంశాలపై ఎక్కువ ఆందోళన చెందాల్సిన పని లేదు. ఇవి కేంద్రంతో పరస్పర చర్చలలో పరిష్కరించుకోగలిగిన సమస్యలే. అసలైన సమస్య మరొకటి ఉంది' అని శ్రీనివాస్ గోలి అన్నారు.జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడం, అదే సమయంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతుండడం అనేది భారత్ ఎదుర్కోవాల్సిన కీలక సవాల్ అని ఆయన అన్నారు.ఫ్రాన్స్ జనాభాలో వృద్ధుల సంఖ్య 7 శాతం నుంచి 14 శాతానికి పెరగడానికి 120 ఏళ్లు.. స్వీడన్‌లో ఇంతేస్థాయిలో రెట్టింపు కావడానికి 80 ఏళ్లు పట్టగా భారత్‌లో అందుకు 28 ఏళ్లే పట్టొచ్చని శ్రీనివాస్ అంచనా వేశారు. దేశవ్యాప్తంగా చిన్న కుటుంబాలను ప్రోత్సహించిన కుటుంబ సంక్షేమ పథకాలే ఈ మార్పును సాధ్యం చేశాయి. అయితే ఈ పరిణామం అనుకోని ఫలితాలకు దారి తీసింది.ఆంధ్రప్రదేశ్ సంతానోత్పత్తి రేటు 1.5గా ఉంది. అంటే స్వీడన్ దేశ సంతానోత్పత్తి రేటుకు సమానం. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం కంటే స్వీడన్ తలసరి ఆదాయం 28 రెట్లు ఎక్కువ.

## కోట్లు పెట్టి కొన్న ఇల్లు.. తీరా కిటికీ తెరిచి చూసి పరుగో పరుగు.. అసలు ఏం జరిగిందంటే



ఉన్నంతలో పొదుపుగా జీవిస్తూ సొంత ఇంటి కోసం డబ్బు జమ చేసుకున్నారు. ఆ మొత్తాన్ని కలిపి ఒక ఇంటిని కొనుగోలు చేశారు. ఆ ఇంటి పట్ల ఎన్నో ఆశలు, ఆసక్తితో ఉన్నారు. వీలైనంత త్వరగా తమ కలల ఇంటికి మారాలని కోరుకున్నారు. అయితే, వారు త్వరలో తామెంతో ఇష్టపడి కొనుకున్న ఇంటికి షిఫ్ట్ అయి వెళ్లినప్పుడు..అక్కడ వారికి ఊహించని పరిస్థితి ఎదురైంది.

సొంతిళ్లు అనేది.. ప్రతి ఒక్కరికి తమ చిరకాల స్వప్నం. ఆ కల సాకారం చేసుకునేందుకు అందరూ ఆరాటపడుతుంటారు. ఇళ్లు కొనాలనే ఆశ, అవసరంతో చాలా మంది దాని చుట్టుపక్కల పరిసరాలు, పరిస్థితులను తెలుసుకోకుండానే.. అడుగు ముందుకు వేస్తుంటారు. మంచి ఇల్లు అని తెలియగానే వెంటనే కొనేస్తుంటారు. తీరా ఆ ఇంట్లోకి మకాం మార్చిన తరువాత అక్కడి పరిస్థితులు ఒక్కొక్కటిగా బయటపడుతుంటాయి. అలాంటి షాకింగ్ ఘటనే ఓ జంటకు కూడా ఎదురైంది. చౌకైగా లభించిన ఇల్లు.. వారికి భరించరాని భారంగా మారింది. ఇంతకీ ఏం జరిగిందో పూర్తి వివరాల్లోకి వెళితే..నివేదిక ప్రకారం, యునైటెడ్ కింగ్‌డమ్‌లో నివసిస్తున్న ఓ జంట వాల్టర్ బ్రౌన్, అతని భార్య షారన్ కెల్లీ ఎంతోకాలంగా కష్టపడి డబ్బు సంపాదించుకున్నారు. ఉన్నంతలో పొదుపుగా జీవిస్తూ సొంత ఇంటి కోసం డబ్బు జమ చేసుకున్నారు. ఆ మొత్తాన్ని కలిపి ఒక ఇంటిని కొనుగోలు చేశారు. ఆ ఇంటి పట్ల ఎన్నో ఆశలు, ఆసక్తితో ఉన్నారు. వీలైనంత త్వరగా తమ కలల ఇంటికి మారాలని కోరుకున్నారు. అయితే, వారు త్వరలో తామెంతో ఇష్టపడి కొనుకున్న ఇంటికి షిఫ్ట్ అయి వెళ్లినప్పుడు..అక్కడ వారికి ఊహించని పరిస్థితి ఎదురైంది. ఈ ఇల్లు ఎలాంటిదో తెలిసి వారు తీసుకున్న నిర్ణయం పట్ల పశ్చాతపం వ్యక్తం చేశారు. ఈ ఇంటికి సంబంధించి వాల్టర్ బ్రౌన్, అతని భార్య షారన్ కెల్లీ తమ కొనుగోలు చేసిన ఇంటి పరిసరాలను చూసి షాక్ తిన్నారు. ఆ ఇంటిని చూసిన వెంటనే వారు ఆ కొత్త ఇంటిని వదిలి వెళ్ళవలసి వచ్చింది. తమెంతగానో కష్టపడి సంపాదించిన డబ్బుతో 3,58,000 పౌండ్లు అంటే రూ. 3 కోట్ల 84 లక్షల విలువైన ఇంటిని కొనుగోలు చేశానని, అయితే దాని కిటికీలు తెరవగానే తన ముందు భిన్నమైన దృశ్యం కనిపించిందని వారు వాపోయారు. కిటికీ తెరవగానే వారికి ఒక పెద్ద డంపింగ్ యార్డ్ కనిపించింది. అయితే, ఇల్లు కొనే ముందు ఈ చెత్త కుప్పను చూశామని, దీనిపై డెవలపర్‌లకు కూడా ఫిర్యాదు చేశామని దంపతులు చెబుతున్నారు. కానీ, వారు తమకు నచ్చజెప్పారని అంటున్నారు. మీరు ఈ ఇల్లు కొనుక్కోండి, డబ్బు చెల్లింపు తర్వాత శుభ్రం చేయడం మా బాధ్యత అని చెప్పాడని అన్నారు. ఆ తర్వాత అనేక వారాలు గడిచినా ఇప్పటికీ అక్కడ చెత్త అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇంటికి సంబంధించి.. ఇంత తక్కువలో ఇక్కడ ఇల్లు దొరకడం చాలా కష్టమని అత్యాశతో మాత్రమే కొన్నామని చెప్పాడు. అంతే కాదు ఈ ఇల్లు కట్టిన స్థలం చుట్టూ సరైన రోడ్డు కూడా లేదని అన్నారు. సోషల్ మీడియాలో వార్త వైరల్‌గా మారడంతో ఈ సంఘటన మనందరికీ ఒక పాఠం లాంటిది అంటున్నారు నిపుణులు.

## సౌదీ అరేబియాకు మరో జాక్‌పాట్.. అక్కడి సముద్రం నిండా తెల్లబంగారం నిల్వలు..!



సౌదీ ఆర్థిక వ్యవస్థకు అత్యంత బలమైన ఆదాయ వనరు చమురు నిక్షేపాలే. సౌదీ వ్యాప్తంగా చమురు బావులు, సహజ వాయువు నిల్వలు విస్తారంగా ఉండగా, సముద్రానికి సమీపంలో ఉన్న చమురు క్షేత్రాలలో తాజాగా తెల్ల బంగారం నిల్వలు గుర్తించారు. నివేదికల ప్రకారం.. సౌదీ అరేబియా ప్రభుత్వ యాజమాన్యంలోని పెట్రోలియం, సహజ వాయువు కంపెనీ సౌదీ..సౌదీ అరేబియాకు ఇప్పుడు మరో జాక్‌పాట్‌ను తగిలింది. ఇప్పటికే చమురు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న సౌదీలో ఇప్పుడు తెల్ల బంగారం నిల్వలు బయటపడ్డాయి. సౌదీ ఆర్థిక వ్యవస్థకు అత్యంత బలమైన ఆదాయ వనరు చమురు నిక్షేపాలే. సౌదీ వ్యాప్తంగా చమురు బావులు, సహజ వాయువు నిల్వలు విస్తారంగా ఉండగా, సముద్రానికి సమీపంలో ఉన్న చమురు క్షేత్రాలలో లిథియం నిల్వలు గుర్తించారు. నివేదికల ప్రకారం.. సౌదీ అరేబియా ప్రభుత్వ యాజమాన్యంలోని పెట్రోలియం, సహజ వాయువు కంపెనీ సౌదీ అరామ్‌కో అకా అరమ్‌కో, దాని చమురు క్షేత్రాలలో ఒకదాని నుండి పైలట్ ప్రాజెక్ట్ కింద లిథియంను వెలికితీసింది. సౌదీ అరేబియా మైనింగ్ వ్యవహారాల డిప్యూటీ మంత్రి ఖలీద్ బిన్ సలేహ్ అల్-ముదైఫర్, లిథియం ప్రత్యక్ష మైనింగ్‌ను ప్రోత్సహించడానికి సౌదీ ప్రభుత్వం త్వరలోనే వాణిజ్య పైలట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కింగ్ అబ్దుల్లా యూనివర్శిటీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ప్రారంభించబడిన లిథియం ఇన్ఫినిటీని లిహైటెక్ అని కూడా పిలుస్తారు. సౌదీ మైనింగ్ కంపెనీ మాడెన్, అరామ్‌కో సహకారంతో వెలికితీత ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహిస్తుందని ఖలీద్ అల్-ముదైఫర్ ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. కింగ్ అబ్దుల్లా యూనివర్శిటీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో తాము అభివృద్ధి చేసిన కొత్త టెక్నాలజీ ద్వారా లిథియంను వెలికితీస్తున్నామని చెప్పారు. ఇందుకోసం వారి వద్ద అన్ని రకాలైన టెక్నాలజీ అందుబాటులో ఉందని మంత్రి చెప్పారు. చమురు క్షేత్రాల వద్ద వాణిజ్య పైలట్‌ను నిర్మిస్తున్నారు. కాబట్టి ఫీల్డ్ నుండి బయటకు వచ్చే ఉప్పునీరు నిరంతర ప్రాతిపదికన ఈ వాణిజ్య పైలట్‌కి శక్తినిస్తుందని చెప్పారు. చమురు క్షేత్రాల నుండి ఉప్పునీటి ప్రవాహాల ద్వారా లిథియం వేరు చేసి బయట తీయడానికి అయ్యే ఖర్చు ఉప్పు ఫ్లాట్ల నుండి సంగ్రహించే సాంప్రదాయ పద్ధతి కంటే ఎక్కువగా ఉందన్నారు. లిథియం ధరలు పెరిగితే ప్రాజెక్ట్ త్వరలో వాణిజ్యపరంగా మంచి లాభదాయకంగా ఉంటుందని వారు భావిస్తున్నారు. ఇప్పటకే ఎక్సాన్ మొబిల్, ఆక్సిడెంటల్ పెట్రోలియం (%వాశ్.చీ%)తో సహా ఇతర చమురు కంపెనీలు కూడా ఉప్పునీరు నుండి లిథియంను ఫిల్టర్ చేయడానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు.

ఇంతకీ ఈ లిథియమ్ అంటే ఎంటనే సందేహం ఉందా..? ఇది బంగారం కన్నా ఎక్కువే. చేతిలోని స్మార్ట్‌ఫోన్, కొత్తగా కొనుక్కున్న ఎలక్ట్రిక్ కారు, ఇంటి పైకప్పుమీది సోలార్ పవర్ యూనిట్%ౌ% ఆఖరికి పంటలకు వాడే ఎరువుల వరకూ లిథియం అవసరం లేని రంగం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిలాజ ఇంధన నిల్వలు తగ్గిపోతున్నందున లిథియంను 'తెల్ల బంగారం' అని కూడా పిలుస్తారు.. ఇది చమురు, ఇతర సాంప్రదాయ శిలాజ ఇంధనాలను ప్రపంచవ్యాప్తంగా శక్తికి ప్రధమ వనరుగా మారుస్తుంది. ప్రస్తుతం, %వాఙ్ష్రఅబఎ-అశీఅ (రాఱ-అశీఅ%) బ్యాటరీలు ఎలక్ట్రిక్ కార్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌ల నుండి ఎమర్జెన్సీ లైట్లు, బొమ్మలు, రోజువారీ జీవితంలో ఉపయోగించే అందమైన ప్రతి గాడ్జెట్ వరకు దాదాపు ప్రతి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ను పవర్ అప్ చేయడానికి లిథియమ్ ఉపయోగిస్తున్నారు.

# టాయిలెట్ పేపర్‌కు ఈ ఆకులు ప్రత్యామ్నాయం కానున్నాయా?





టాయిలెట్ పేపర్ తయారీకి ప్రపంచవ్యాప్తంగా ఏటా 10 లక్షల చెట్లను కొట్టేస్తున్నారు. టాయిలెట్ పేపర్ కోసం సొంతంగా మొక్కల పెంపకం మరింత పర్యావరణ హితమా? తూర్పు కెన్యాలో మెరూ పట్టణంలో, పచ్చని, దట్టమైన ఆకులతో ఈ మొక్క భూమిపై విస్తరించి ఉంది. మెరూకు చెందిన బెంజమిన్ ముటెంబీ ప్లెక్ట్రాంథస్ బార్బటస్ అనే మొక్కను పెంచుతున్నారు. దీని ఆకులను టాయిలెట్ పేపర్‌గా వాడుతున్నారు. 1985 నుంచి ఆయన ఈ మొక్కను పెంచడం ప్రారంభించారు. "మా తాత ద్వారా దీని గురించి తెలుసుకున్నా. అప్పటి నుంచి దీన్ని వాడుతున్నా. ఇది చాలా మృదువుగా, మంచి వాసనతో ఉంటుంది" అని తెలిపారు. ప్లెక్ట్రాంథస్ బార్బటస్ అనే మొక్క 2 మీటర్ల వరకు అంటే 6.6 అడుగుల వరకు పెరుగుతుంది. దీని ఆకులు దాదాపు సాధారణ టాయిలెట్ పేపర్ పరిణామంలోనే ఉంటాయి. ఇవి పుదీనా, నిమ్మ వాసనను వెదజల్లుతుంటాయి. ఈ మొక్క ఉష్ణమండల వాతావరణంతోపాటు, పాక్షిక సూర్యకాంతిలోనూ పెరుగుతాయి. ఆఫ్రికా అంతటా ఈ మొక్కలు విస్తరించాయి. కొన్నిసార్లు ఈ మొక్కలను ఆస్తుల సరిహద్దులను నిర్ణయించడానికి కూడా ఉపయోగిస్తారు. "దీనిని సుదీర్ఘకాలంగా ఆఫ్రికన్ టిస్యూలాగా వినియోగిస్తున్నారు. మా ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మొక్కను వాడతారు. ఈ మొక్కకున్న ఆకులన్నింటిని వాడిన తరువాతే అధునాతన టాయిలెట్ రోల్స్ కొంటాను" అని ముటెంబీ చెప్పారు. ముటెంబీకి ఈ ఆకులు టాయిలెట్ పేపర్ కొనే ఖర్చును తప్పిస్తున్నాయి. ఆఫ్రికాలో ఇతర వస్తువుల మాదిరే టాయిలెట్ పేపర్ ధరకూడా ఎక్కువ. టాయిలెట్స్ రోల్ ఉత్పత్తి కోసం దిగుమతి చేసుకునే కలపగుజ్జు, ఇతర పదార్థాల ధరలు ఎక్కువకావడంతో వీటి మొత్తం ఉత్పత్తి ఖర్చులో దిగుమతి చేసుకునే పదార్థాల ధరలే 75 నుంచి 80శాతం దాకా ఉంటున్నాయని కెన్యాలో తయారీదారుల సంఘం తెలిపింది. టాయిలెట్ పేపర్ తయారు చేసేందుకు ఏటా ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 లక్షల చెట్లను నరుకుతున్నట్లు ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ కన్సల్టెన్సీ ఎడ్జ్ పరిశోధన తెలిపింది. వర్జిన్ వుడ్‌ను , కాగితం పరిశ్రమ భారీగా వినియోగిస్తుంటుంది. . నరికిన చెట్లలో సుమారు 35 శాతం పేపర్ ఉత్పత్తి కోసం వాడుతున్నారు. దీనివల్ల, అటవీ నిర్మూలన, జీవవైవిధ్యం దెబ్బతినడం, భూమికోతకు గురికావడం, జాతులు అంతరించిపోవడం, పర్యావరణ వ్యవస్థ దెబ్బంటోందని ఎథికల్ టాయిలెట్ పేపర్‌పై ఇటీవల రూపొందించిన ఎథికల్ కన్జ్యూమర్ రిపోర్టు వెల్లడించింది. "ప్లెక్ట్రాంథస్ బార్బటస్ అనేది ఆఫ్రికన్ టాయిలెట్ పేపర్. ప్రస్తుత యువతలో చాలామందికి ఈ మొక్క గురించి పెద్దగా తెలియదు. కానీ, టాయిలెట్ పేపర్‌కు పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయంగా మారే సామర్థ్యం దీనికి ఉంది" అని సంప్రదాయ మొక్కలపై అధ్యయనం చేసే కెన్యా నేషనల్ మ్యూజియం నిపుణుడు మార్టిన్ ఒధియాంబో అన్నారు. కెన్యాలో ఎంతమంది ఈ మొక్కను టాయిలెట్ పేపర్‌గా వాడుతున్నారనే విషయమై అధికారిక సమాచారమేదీ లేదు. కానీ, ఆఫ్రికాలో చాలా ప్రాంతాల్లో ఈ మొక్కను పెంచుతున్నారు. చాలా గ్రామీణ ప్రాంతాలలో దీన్ని వాడుతున్నట్లు ఒధియాంబో చెప్పారు. ప్లెక్ట్రాంథస్ బార్బటస్ మొక్కను కోసిన తర్వాత ఒకటి లేదా రెండు నెలల్లో పూర్తి గా ఎదుగుతుంది. దీన్నికత్తిరించడానికి సుమారు 50 కెన్యన్ షిల్లింగ్స్ అంటే 30 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. పరిశ్రమలు తయారు చేసే టాయిలెట్ పేపర్ సైజులోనే ఈ ఆకులు ఉంటాయి. అధునాతన ఫ్లష్ టాయిలెట్లకు లేదా మరుగుదొడ్లలో కంపోస్ట్ చేయడానికి అనుకూలంగా ఉంటాయని ఒధియాంబో చెప్పారు. ప్లెక్ట్రాంథస్ బార్బటస్ మొక్క వినియోగం, దాని ఉపయోగాలపై ఒధియాంబో ఉపన్యాసాలను వినేందుకు కెన్యాలో ఇతర ప్రాంతాల నుంచి పలువురు సందర్శకులు వస్తుంటారు. ఇతర దేశాల్లో కూడా ఈ మొక్క ఉపయోగాల గురించి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అమెరికాలోని ఫ్లోరిడాలో పర్యావరణహితమైన సుస్థిర జీవనం కోసం లాభాపేక్ష లేని ఒక సంస్థను నడుపుతున్న పర్యావరణ కార్యకర్త రాబిన్ గ్రీన్‌ఫీల్డ్ ఈ ప్లెక్ట్రాంథస్ బార్బటస్ ఆకులను గత ఐదేళ్లుగా వాడుతున్నారు. గ్రీన్‌ఫీల్డ్ సొంతంగా తన ఫ్లోరిడా నర్సరీలో వందకి పైగా ప్లెక్ట్రాంథస్ బార్బటస్ మొక్కలను పెంచుతున్నారు. వీటి ఆకులను ఆయన ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు. టాయిలెట్ పేపర్ కోసం ఈ మొక్కలను పెంచాలని ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటి వరకు, వందల మందికి ఈ మొక్క ఆకులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మొక్కను వాడిన ప్రజల నుంచి సానుకూలమైన స్పందన వచ్చిందని గ్రీన్‌ఫీల్డ్ తెలిపారు డబ్ల్యూఈపీఏ అనేది యూరప్‌లోనే అతిపెద్ద టాయిలెట్ పేపర్ తయారీదారుల్లో ఒకటి. ఇటువంటి కంపెనీలు, సంప్రదాయ టాయిలెట్ పేపర్ వల్ల కలుగుతున్న పర్యావరణ ప్రభావాన్ని ప్రత్యామ్నాయ మార్గాలలో తగ్గిస్తున్నాయి. ఫైబర్లను బ్లీచింగ్ చేయని టాయిలెట్ పేపర్‌ను ఉత్పత్తి చేసేందుకు రీసైకిల్ చేసిన కార్డుబోర్డును వాడే సరికొత్త విధానాన్ని అభివృద్ధి చేసినట్లు డబ్ల్యూఈపీఏ అధికార ప్రతినిధి చెప్పారు. "సాధారణంగా కాగితంగా మార్చడానికి ముందు చెక్కగుజ్జును బ్లీచ్ చేస్తారు. దీనివల్ల పర్యావరణంలోకి క్లోరినేటెడ్ కాంపౌండ్లు విడుదల అవుతాయి. కార్బన్ ఆధారిత వస్తువులకు ఈ కాంపౌండ్లు ప్రతిస్పందిస్తాయి. క్యాన్సర్, ఇతర ఆరోగ్య ప్రమాదాలను దారితీసే అత్యంత హానికరమైన రసాయనాలుండే డయాక్సిన్లను ఇవి సృష్టిస్తాయి" అని నేచురల్ రిసోర్సస్ డిఫెన్స్ కౌన్సిల్ నివేదిక తెలిపింది. ఈ కౌన్సిల్ ఓ లాభాపేక్ష లేని సంస్థ. అయితే, ప్లెక్ట్రాంథస్ బార్బటస్ పండించే ప్రాంతాలు, దేశాలపై కూడా పరిమితులు ఉన్నాయని మిస్సోరి బొటానికల్ గార్డెన్ అసోసియేట్ సైంటిస్ట్ చెప్పారు.

ఉదాహరణకు, దక్షిణాఫ్రికాలో ప్లెక్ట్రాంథస్ బార్బటస్‌ను ఆక్రమణ(స్థానికేతర) జాతుల్లో ఒకదానిగా పరిగణిస్తారు. వీటిని అక్కడ పెంచడం, విక్రయించడం నిషేధం. స్థానికేతర జాతుల మూలంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా 423 బిలియన్ డాలర్ల(రూ.35,81,689 కోట్ల) నష్టం వాటిల్లుతోంది. జీవవైవిధ్య నష్టానికి ఇదే ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అయితే, ప్రధాన స్రవంతిలోకి ఈ మొక్క వెళ్లడానికి ఉన్న అతిపెద్ద సవాలు, ప్రజల ఆమోదం. నైరోబీలో ఉన్న తన ప్లాంట్ నర్సరీపై ఒధియాంబో ఆశాజనకంగానే ఉన్నారు. "టాయిలెట్ పేపర్‌గా ఈ మొక్కలను వాడేందుకు కొందరు వెనకడుగు వేయొచ్చు. కానీ, ఈ మొక్క ప్రయోజనాలను తెలుసుకున్నాక, ఇది పర్యావరణహితమైన ప్రత్యామ్నాయంగా నిలవనుందని నమ్ముతున్నా" అని చెప్పారు ఒధియాంబో.

## యాపిల్ కంపెనీపై కాంగో దేశం ఎందుకు కేసు పెట్టింది?



యాపిల్ కంపెనీ అనుబంధ సంస్థలు 'కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్' వాడుతున్నాయంటూ ఫ్రాన్స్, బెల్జియం దేశాలలో డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో క్రిమినల్ ఫిర్యాదులు దాఖలు చేసింది. తూర్పు డీఆర్ కాంగోలోని సాయుధ గ్రూపుల ఆధీనంలోని గనులలో ఈ ఖనిజాలు ఉన్నాయి. ఈ సాయుధ గ్రూపులు చేస్తున్న నేరాలలో యాపిల్‌కు పాక్షిక బాధ్యత ఉందని కాంగో ప్రభుత్వం తరపు న్యాయవాదులు ఆరోపించారు. యాపిల్ ఈ ఆరోపణలను ఖండించింది. కాగా, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఈ ఆధారాలు సరిపోతాయో లేదో ఫ్రాన్స్, బెల్జియంలోని అధికారులు పరిశీలించనున్నారు. కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్ (ఖనిజాలు) అంటే టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్, గోల్డ్.. వీటిని 3టీజీ మినరల్స్ అని పిలుస్తారు. వీటిని స్మార్ట్‌ఫోన్, ఇయర్‌ఫోన్, కంప్యూటర్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలలో వాడుతుంటారు. ఈ 3టీజీ ఖనిజాలకు కాంగో నిలయంగా ఉంది. కాంగో తూర్పు ప్రాంతంలో ఈ గనులు ఉన్నాయి. ఈ ఖనిజాల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ కారణంగా కాంగో- పొరుగున ఉన్న రువాండా మధ్య ఘర్షణ తలెత్తింది. కాంగో న్యాయవాదులు విడుదల చేసిన ప్రకటనలో.. యాపిల్ సప్లై చెయిన్‌లో 'బ్లడ్ మినరల్స్' (అసాంఘిక శక్తులకు నేరాలు చేయడానికి ఈ ఖనిజాల ద్వారా అందే నిధులు) ఉన్నాయని తెలిపారు. సాయుధ గ్రూపుల అధీనంలోని గనుల నుంచి టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్‌లను సేకరించి "అంతర్జాతీయ సప్లై చెయిన్ ద్వారా తరలిస్తున్నారు" అని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. "ఈ చర్యలు మిలీషియా, టెర్రరిస్టు గ్రూపులకు నిధులు సమకూర్చడం ద్వారా మరింత హింస, సంఘర్షణకు కారణమయ్యాయి. అదే సమయంలో పిల్లలను బలవంతంగా కార్మికులుగా మార్చడం, పర్యావరణ వినాశనానికి దారితీశాయి" అని ఆ ప్రకటనలో తెలిపారు.

కాంగో ఆరోపణలను యాపిల్ సంస్థ ఖండించింది. తన ఖనిజాల సరఫరాదారులకు అత్యున్నత పారిశ్రామిక ప్రమాణాలున్నాయని పేర్కొంది. "ఈ సంవత్సరం ప్రారంభంలో సదరు ప్రాంతంలో ఘర్షణలు పెరగడంతో కాంగో, రువాండా నుంచి వచ్చే టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్, బంగారం తీసుకోవద్దని మా సరఫరాదారులకు, ఖనిజాల శుద్ధిదారులకు తెలియజేశాం ". కాంగో తూర్పు ప్రాంతంలో ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వాటికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉండటం దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో యుద్ధాలకు దారితీసింది. చట్టబద్ధమైన గనులతోపాటు సాయుధ గ్రూపుల అధీనంలో ఉన్న గనుల నుంచి పెద్ద మొత్తంలో ఖనిజాలు పొరుగున ఉన్న రువాండాకు రవాణా అవుతున్నాయని, తరువాత అవి మన ఫోన్లు, కంప్యూటర్లలో చేరుతున్నాయని హక్కుల సంఘాలు ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నాయి. యాపిల్‌పై కాంగో ప్రభుత్వ చర్యలను గతంలో మీడియా స్టంట్‌గా పేర్కొన్న రువాండా యాపిల్‌కు ఖనిజాలు విక్రయించడం లేదని స్పష్టం చేసింది. ప్రజలను నిర్బంధ కూలీలుగా మార్చడానికి ఈ 'కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్' సరఫరా కారణమవుతోందని యూరోపియన్ కమిషన్ వెబ్‌సైట్ తెలిపింది. ఈ ఖనిజాలను కేవలం చట్టబద్ధమైన గనుల నుంచే తీసుకోవాలని సూచించింది.

'కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్' సరఫరా నియంత్రణ కోసం 2021 జనవరి 1న యూరోపియన్ యూనియన్ అంతటా ఒక నియంత్రణను కూడా తీసుకొచ్చింది. అయితే, ఈయూ తన నియంత్రణను టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్, బంగారం వరకు మాత్రమే పరిమితం చేసింది. ఎందుకంటే ఈ నాలుగు ఖనిజాలే తరచుగా సాయుధ-సంఘర్షణలు, మానవ హక్కుల ఉల్లంఘనలతో ముడిపడి ఉంటున్నాయి.

ఈ ఖనిజాల వాణిజ్యాన్ని నిరోధించడంలో సహాయపడటానికి పలు నియమాలను కూడా రూపొందించారు. పరిశ్రమ, పౌర సమాజం, ఇతర ప్రభుత్వాల సహకారంతో 35 అభివృద్ధి చెందిన దేశాల సమూహం అయిన ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) నిపుణులు వీటిని రూపొందించారు. ఈ ఖనిజాలపై అమెరికా కూడా చట్టం చేసింది.

## తల్లి హత్య కేసు.. భారత సంతతి వ్యక్తికి యూకేలో జీవిత ఖైదు!

**తల్లి భజన్ కౌర్ పై దాడి చేసి చంపేసిన కొడుకు సిందీప్ సింగ్**

**తూర్పు ఇంగ్లండ్‌లోని లీసెస్టర్‌లో ఘటన**

**16 రోజుల విచారణ తర్వాత సింగే హత్యకు పాల్పడినట్లు తేల్చిన లీసెస్టర్ క్రౌన్ కోర్టు**




తల్లి హత్య కేసులో దోషిగా తేలిన 48 ఏళ్ల భారత సంతతి వ్యక్తికి బ్రిటన్ కోర్టు తాజాగా జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. తూర్పు ఇంగ్లండ్‌లోని లీసెస్టర్‌లో ఈ ఘటన జరిగింది. వారు నివాసం ఉంటున్న ఇంట్లోనే 76 ఏళ్ల తల్లిపై దాడి చేసి సదరు వ్యక్తి హత్యకు పాల్పడినట్లు కోర్టు విచారణలో తేలింది.

వివరాల్లోకి వెళితే.. మే 13న అనుమానాస్పదంగా చనిపోయిన భజన్ కౌర్ తల, ముఖంపై తీవ్ర గాయాలు కావడం లీసెస్టర్‌షైర్ పోలీసులు గుర్తించారు. దాంతో ఆమె కుమారుడు సిందీప్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని లీసెస్టర్ క్రౌన్ కోర్టులో హాజరుపరిచారు. 16 రోజుల విచారణ అనంతరం సింగ్ హత్యకు పాల్పడినట్లు కోర్టు తేల్చింది. దాంతో తాజాగా అతనికి జీవిత ఖైదు విధించింది. ఈస్ట్ మిడ్‌ల్యాండ్స్ స్పెషల్ ఆపరేషన్స్ యూనిట్ మర్డర్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌కి చెందిన డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మార్క్ సింప్కి మాట్లాడుతూ.. "ఇది తీవ్ర కలత కలిగించే కేసు. తన తల్లి కౌర్ ని చంపిన తర్వాత సింగ్ ఆమె మృతదేహాన్ని తన ఇంటి తోటలో పూడ్చిపెట్టేందుకు ప్రయత్నించాడు. దానికోసం బయటకు వెళ్లి పలుగు, ఒక గోనె సంచి కొన్నాడు. కానీ అతను ఆ పని చేయలేకపోయాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వాసన రావడంతో కంగారు పడ్డాడు. ఈ క్రమంలో భజన్ కౌర్ గురించి బంధువులు వాకబు చేసిన సమయంలోనూ అతడు తప్పుడు సమాచారం ఇచ్చాడు. అలాగే అధికారులను కూడా తప్పుదోవ పట్టించాడు. కానీ, ఇంటి నుంచి వాసన రావడంతో బంధువులు అనుమానంతో పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ మొదలైంది. ఈ క్రమంలో ఇంట్లోనే ఆమె మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. మొదట తనకు ఏమీ తెలియదని సింగ్ బుకాయించాడు. కానీ, ఆ తర్వాత తానే తల్లిని కడతేర్చినట్లు అంగీకరించాడు" అని డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.


# మిసిమి జడకు పసిమి తళుకు



మిసిమి జడకు పసిమి తళుకు ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ఇక్కడ కండ్లను కట్టిపడేసేలా కనిపిస్తున్నది కిషన్‌దాస్ జువెలరీ సంస్థ రూపొందించిన మేలిమి బంగారు జడ.

బర్మీస్ రూబీ, పోల్కీలను జతచేసిన ఈ జడకు చివర జడకుచ్చులు అందంగా వేలాడేలా రూపొందించారు. మీనం ఆకృతిలో వచ్చే డిజైన్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. దానిపైన పచ్చలు, కెంపులు, పోల్కీలు పొదిగి చేసిన జడబిళ్లకు రెండు వైపులా ముత్యాలసరాలు ముగ్ధంగా అమరిపోయాయి. ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్‌వైట్ రంగు చీర రితికా మీర్‌చందానీ కలెక్షన్‌లోనిది.

# వేణుగానం జయప్రదం



వేణుగానం జయప్రదం రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది.. రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది..ఇంటి పనుల్లో తలమునకలైన ఆ గృహిణికి ఇంపైన వేణుగానం వినిపించింది. తను కూడా గాయని కావడంతో ఆ వాద్య సంగీతాన్ని మనసారా ఆస్వాదించింది. 'ఎవరిదో ఈ మురళీ గానం..' అనుకుంటూ తలతిప్పి చూసింది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కూతురు.. జయప్రద. చేతిలో వేణువు. స్వరానికి తగ్గట్టు పిల్లనగ్రోవిని పలకరిస్తున్న ప్రాణవాయువు. అప్పటికి జయ వయసు పన్నెండు. జయప్రదా రామమూర్తి కుటుంబీకులు కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందినవారు. తాతల కాలంలోనే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వెంకటరమణ రామమూర్తి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్. తల్లి ప్రేమా రామమూర్తి సంగీత విద్వాంసురాలు. ఇంట్లో కర్ణాటక సంగీతం మారుమోగేది. తండ్రి శాస్త్రవేత్త కావడంతో అనేకానేక విషయాల మీద లోతైన చర్చలు జరిగేవి. కాబట్టే, 'ఫ్లూటిస్ట్ కాకపోయి ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అధికారిని అయ్యేదాన్ని' అంటారు జయప్రద. వేణుగానం మీద మక్కువతో, పాకెట్ మనీలో నుంచి రూ.60 ఖర్చుపెట్టి ఫ్లూట్ కొనుక్కున్నారు జయప్రద. తొలిరోజుల్లో సొంతంగానే సాధన చేసినా.. ఆ తర్వాత నటేషన్ రమణి దగ్గర శిష్యరికం చేశారు. హరిప్రసాద్ చౌరాసియా సమక్షంలో కొంతకాలం సాధన చేశారు.

**సంగీతమా? చదువా?**

ప్రతి మనిషి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. గడ్డుకాలం వచ్చి తీరుతుంది. జయప్రద కూడా అలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తండ్రి అకాల మరణం ఆ కుటుంబంలో ఓ పెద్ద కుదుపు. చదువు, వేణుగానం.. ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఐఏఎస్ ఆలోచనకు స్వస్తి పలికారు. సంగీతాన్ని కెరీర్‌గా ఎంచుకున్నారు. 'ఏదైనా సాధించాలనుకుంటే మనసులో గట్టిగా సంకల్పించుకుంటే సరిపోతుంది' అనే మాట జయప్రద విషయంలో నిజమైంది. గొప్ప ఫ్లూటిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలనేది ఆమె లక్ష్యం. అందుకు అనుక్షణం శ్రమించారు. కఠోర సాధన చేశారు. వందలాది ప్రదర్శనలిచ్చారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఓసారి టెలివిజన్‌లో జయప్రద వేణుగానాన్ని తిలకించారు, ఆలకించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా జయప్రదను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. కచేరీ పెట్టించారు. 'ఎప్పటికైనా నువ్వు గొప్ప వేణుగాన విద్వాంసురాలివి అవుతావు' అంటూ ప్రశంసించారు.

**సినిమాల్లోకి..** దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'ఓం నమో వేంకటేశాయ' సినిమా ద్వారా జయప్రద వెండి తెర ఫ్లూటిస్ట్‌గా పరిచయం అయ్యారు. ఆ తర్వాత మరిన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. 'బాహుబలి-2', 'వకీల్‌సాబ్' వంటి పెద్ద సినిమాలకూ పనిచేశారు. త్వరలోనే, సంగీత దర్శకుడు కోటి నేతృత్వంలో ఓ ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు. తన వేణుగాన ప్రస్థానంలో జయప్రద ఎన్నో రికార్డులు సాధించారు. ఆమె ఇరవై రకాల ఫ్లూట్స్ వాయించగలరు. స్వరాల నాణ్యత వేణువు పైనే ఆధార పడుతుంది. కాబట్టే అస్సాం, బొంబై, చెన్నై, బెంగళూరు నుంచి వేణువులు తెప్పించుకుంటారు. అన్నమయ్య లక్ష గళార్చన కార్యక్రమానికి గానూ.. ప్రపంచ రికార్డు నమోదు చేశారు. భారత సాంస్కృతి క శాఖ నుంచి నేషనల్ ఫెలోషిప్ కూడా అందుకున్నారు. కంచి పీఠం, శ్రీశైలం, గురువాయూర్, యాదాద్రి, వేములవాడ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆస్థాన విద్వాంసురాలుగానూ ఉన్నారు జయప్రద.

**ప్రపంచ దేశాల్లో..** చదువుకునే రోజుల్లో ప్రపంచ పటంలో వివిధ దేశాల పేర్లు చూసి 'భూమి మీద ఇన్ని దేశాలున్నాయా? వీలైతే అన్నీ చుట్టేయాలి' అనుకునేవారు జయప్రద. ఆ కోరిక ఇప్పుడు నెరవేరింది. రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. వేల కచేరీలు చేసినా.. ప్రతి కచేరీని తొలి ప్రదర్శనగానే భావిస్తారు. అంతే శ్రద్ధగా శ్రోతల్ని అలరిస్తారు. కొన్నివేల కరతాళ ధ్వనులు ఆమె వేణుగాన ప్రతిభకు సాక్ష్యాలుగా నిలిచాయి. తన దగ్గరికి వచ్చేవారికి ఆమె చెప్పే మాట ఒకటే.. 'వేణుగానాన్ని నేర్చుకోవాలనుకుంటే, ముందుగా ఆ కళను ప్రేమించడం మొదలుపెట్టండి. ఉపాధిలా కాకుండా ఒక ఉద్యమంలా స్వీకరించండి. సాధన చేస్తూనే ఉండండి'.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్



రాతి యుగం నగలు నయా ట్రెండ్ నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి. నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి.

చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటే పచ్చ, కెంపు, ట్యాంజనైట్‌లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగులీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి.

దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మాదళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.

# పచ్చదనం.. పరిరక్షకులు





పచ్చదనం.. పరిరక్షకులు అసలే అడవి. అక్కడక్కడా పులులు. హఠాత్తుగా స్మగ్లర్ల దాడులు. అడవిని కాపాడుతూ, వన్యమృగాలకు రక్షణనిస్తూ, స్మగ్లర్ల పాలిట సింహస్వప్నంగా నిలుస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోపనిచేస్తున్న నూట నలభైమంది.. అటవీశాఖ మహిళా ఉద్యోగులు. ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, సవాళ్లను అధిగమిస్తూ అడవిలో నిర్భయంగా విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్టు అధికారులు, బీట్ సిబ్బందిపై ప్రత్యేక కథనం..

అసలే అడవి. అక్కడక్కడా పులులు. హఠాత్తుగా స్మగ్లర్ల దాడులు. అడవిని కాపాడుతూ, వన్యమృగాలకు రక్షణనిస్తూ, స్మగ్లర్ల పాలిట సింహస్వప్నంగా నిలుస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోపనిచేస్తున్న నూట నలభైమంది.. అటవీశాఖ మహిళా ఉద్యోగులు. ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, సవాళ్లను అధిగమిస్తూ అడవిలో నిర్భయంగా విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్టు అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం అటవీ ప్రాంతం విస్తారమైంది. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం నుంచి వైరా నియోజకవర్గం వరకు 4,17,383 హెక్టార్లలో విస్తరించి ఉంది. పచ్చదనాల పట్టుచీర కట్టుకున్న ఆ అడవి తల్లిని అటవీశాఖ మహిళా ఉద్యోగులు కంటికి రెప్పలా కాపాడుతున్నారు. వన సంపదను ఎత్తుకెళ్లడానికి గద్దల్లా ఎదురుచూసే స్మగ్లర్లకు సవాలు విసురుతున్నారు. వన్యప్రాణుల చర్మమాంసాలతో వ్యాపారం చేసుకునే రక్త బేహారులకూ ఇక్కడ కొదవ లేదు. ఆ పహారా బృందం అడుగుల చప్పుడు వినిపిస్తే చాలు.. స్మగ్లర్లకు వణుకే. విద్రోహ శక్తులపై ఉక్కుపాదం మోపే ఆ మహిళలు, మూగ జీవాలు కనిపిస్తే మాత్రం మాతృప్రేమ కురిపిస్తారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తారు. పచ్చగడ్డివేసి పొట్ట నింపుతారు. వేసవిలో అయితే.. మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ గార్డులు, సెక్షన్ అధికారులు, డీఆర్‌ఓలు, రేంజ్ అధికారులు.. హోదా ఏదైనా అదే నిబద్ధత. అంతే చిత్తశుద్ధి. ఉన్నతాధికారులు సైతం ఆ అంకిత భావాన్ని ప్రశంసించిన సందర్భాలు అనేకం.

**అనుక్షణం సవాళ్లే..**

ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో.. అటవీశాఖ మహిళా ఉద్యోగులు మగవాళ్లతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నారు. కిలోమీటర్ల దూరం కాలి నడకనే వెళ్తున్నారు. ఎక్కడ ఏ క్రూర మృగాలు ఉంటాయో తెలియని పరిస్థితి. అయినా ధైర్యంగా అడుగు ముందుకేస్తారు. అక్రమ ఇసుక వ్యాపారుల ఆట కట్టిస్తూ.. ప్రకృతికి, పచ్చదనానికి అండగా నిలుస్తున్నారు. సీసీ కెమెరాల నిఘాతో చీమ చిటుక్కుమన్నా కనిపెట్టేస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద మరింత అప్రమత్తంగా ఉంటున్నారు. 'అడవి, అడవిలోని ప్రాణులు-ఈ రెండూ మాకు రెండు కళ్లు' అంటారు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి.శ్రీదేవి. 'అడవిలో పనిచేయడం సవాలే అయినా.. ఇష్టంగా చేస్తున్నాం. అధికారులు కూడా మద్దతుగా నిలుస్తున్నారు. ఇది మా అదృష్టం' అని వివరిస్తారు మరో బీట్ అధికారి శారద. 'మొక్కలు పెంచడం నా లక్ష్యం. అందుకే కోరికోరి ఈ ఉద్యోగంలో చేరాను. మనం ఎన్ని చెట్లు పెంచితే.. పకృతి మనకు అంత మంచి వాతావరణాన్ని ఇస్తుంది. పర్యావరణం బాగుండాలంటే.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. అడవిని కాపాడాలి. పకృతి ఒడిలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా' అంటున్నప్పుడు బీట్ ఆఫీసర్ అనూష మాటల్లో పచ్చదనం పట్ల అవ్యాజమైన ప్రేమ. 'జీవవైవిధ్యమే ప్రకృతి సమతౌల్యానికి ప్రాణం. సృష్టిలోని ప్రతి జీవికీ బతికే హక్కు ఉంటుంది. అందుకే, మేం అడవిలో నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నాం. అడవి నిండా జంతువులు ఉంటే.. స్మగ్లర్లు అటువైపు కన్నెత్తి చూసే ధైర్యం చేయరు' అని వివరిస్తారు దుర్గ.

స్త్రీని ప్రకృతితో పోలుస్తారు కవులు. ఆ ప్రకృతి సంరక్షణ బాధ్యత సాక్షాత్తు స్త్రీకే అప్పగిస్తే.. తనను తాను రక్షించుకున్నట్టు అడవిని కాపాడుకుంటుంది ఆమె. తన బిడ్డల్లానే వన్యమృగాలనూ పోషిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్నది ఆ అద్భుతమే.

అటవీశాఖలో ఉద్యోగం అంటే రోజూ సవాళ్లే. ఓ సందర్భంలో ఊరు ఊరంతా ఎదురుతిరిగింది. దాడికి వచ్చింది. అయినా బీట్ ఆఫీసర్ అనూష.. వెనక్కి తగ్గలేదు. చాకచక్యంగా గుంపును చెదరగొట్టారు. తానూ సురక్షితంగా బయటపడ్డారు. కొన్నిసార్లు వేటగాళ్లు కంట్లో కారం చల్లే ప్రయత్నం చేస్తారు. స్మగ్లర్లు ప్రాణాలు తీస్తామని బెదిరిస్తారు. అవేవీ.. మహిళా సిబ్బంది ఆత్మస్థయిర్యాన్ని తగ్గించలేక పోయాయి. చేతిలో గన్ లేకపోతేనేం, ఒంటి మీద ఖాకీ యూనిఫామ్‌నే ఆయుధంగా భావిస్తారు.

# వినూత్న.. సృష్టికర్త!







నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. చదువుకునే రోజుల్లోనే పర్యావరణానికి హాని కలిగించని నగలు తయారు చేయాలనే ఆలోచన వచ్చింది సృష్టి ఘనావత్‌కు. అలా, దేశంలోనే మొదటి బయోజువెలరీ బ్రాండ్ స్థాపకురాలైంది. '..అది కూడా సహజ సిద్ధంగా దొరికేవి, ఎంత సేకరించినా తరిగిపోని వాటితోనే నగలు తయారు చేయాలని సంకల్పించాను. అందుకే నా మనసు పూలు, పండ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాల్లాంటి వాటి మీదికి పోయింది. వీటిని నగల్లో ఎలా ఇమడ్చాలనే కోణంలో చాలా కసరత్తు చేశాను. ఇది ఆరంచెల ప్రక్రియ. చివరి దశలో.. ఎక్కువకాలం మన్నేలా కోటింగ్ ఇస్తాం.

చివరగా ఇరవై నాలుగు క్యారెట్ల బంగారంతో పూత పూస్తాం. ఫినిషింగ్ తర్వాత అచ్చమైన బంగారు ఆభరణాల్లానే అనిపిస్తాయి. అన్నట్టు, ఇటీవల మేం తీసుకొచ్చిన స్పైస్ కలెక్షన్‌కు మంచి పేరొచ్చింది. ఇందులో లవంగాలు, దాల్చిన చెక్క, మొగ్గ, మిరియాలు, పువ్వు.. లాంటి మసాలా దినుసులతో చెవి దుద్దులు, బ్రేస్‌లెట్లు, గొలుసులు రూపొందించాం. ఇవి కాక ఖర్జూరాలు, శీకాకాయలాంటివీ మా ఆభరణాల్లో ఇమిడిపోయాయి. పర్యావరణాన్ని ప్రేమించే వారంతా ఈ నగల్నీ ఇష్టపడుతారు' అంటారు సృష్టి. బయో జువెలరీ అంటే ప్రకృతికి మరింత అందాన్ని అద్దడమే!